సమగ్ర కథనాలు, ఈ పేపర్ కోసం స్కాన్ చేయండి

శుక్రవారం
FRIDAY
20.12.2024
సంచిక: 119
సంపుటి: 16
వెల రూ.6.00
పేజీలు: 8
PAGES: 8
హైదరాబాద్
HYDERABAD

ఋషి

ధర్మం కోసం అక్షర తపస్సు తెలుగు దినపత్రిక

శ్రీకృష్ణుడి మాట

కామ, క్రోధ, లోభములు ఆత్మను నాశనం చేస్తాయి. అవి నరకప్రాప్తికి హేతువులు. కాబట్టి వాటిని వదిలి వేయాలి.

ముహూర్తం

శుక్రవారం శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు మార్గశిర మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:44 సూర్యాస్తమయం - సా. 5:42 తిథిజి పంచమి ఉ. 10:51 వరకు సంస్కృత వారం భృగు వాసరః నక్షత్రం ముఖ తె. 3:44o వరకు యోగం విష్కంభ సా. 6:14 వరకు కరణం తైతుల ఉ. 10:51 వరకు గరజి రా. 11:33 వరకు వర్జ్యం మ. 12:36 నుండి మ. 2:21 వరకు దుర్ముహూర్తం ఉ. 8:56 నుండి ఉ. 9:40 వరకు మ. 12:35 నుండి మ. 1:19 వరకు రాహుకాలం ఉ. 10:51 నుండి మ. 12:13 వరకు యమగండం మ. 2:58 నుండి సా. 4:20 వరకు గుళికాకాలం ఉ. 8:07 నుండి ఉ. 9:29 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:08 నుండి తె. 5:56 వరకు అమృత ఘడియలు రా. 1:12 నుండి రా. 2:55 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:51 నుండి మ. 12:35 వరకు

గమనిక: "o" అనగా మరుసటి రోజున

Published From HYDERABAD || www.rhushinews.com facebook: rhushinews twitter: rhushinews instagram: rhushinews

అక్కడ కొట్లాట..

పార్లమెంట్‌లో కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపులాట

- ఇద్దరు బీజేపీ ఎంపీలకు గాయాలు.. దవాఖానకు తరలింపు
- రాహుల్‌గాంధీ తోయడం వల్లే ఘటన: కేంద్ర మంత్రి రిజిజు
- రాహుల్‌పై పోలీసులకు బీజేపీ నేతల బృందం ఫిర్యాదు
- షా వ్యాఖ్యల దృష్టి మరల్చేందుకే బీజేపీ ఆరోపణలు: ఖర్గే

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): యావత్తు దేశం చూస్తుండగా ఎంపీలు నెట్టుకోవడం, ఒకరి మీద ఒకరు చాడీలు చెప్పుకోవడం కనిపించింది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. ఆ పార్టీ వ్యవహారశైలిని నిరసిస్తూ బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. బీజేపీ ఎంపీలు తనను నెట్టివేశారని, పార్లమెంట్ లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కానీ రాహుల్ గాంధీ తోయడం వల్లే ఎంపీలకు గాయమైనట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌ను దవాఖానలో చేర్పించారు. రాహుల్‌గాంధీ ఓ ఎంపీని నెట్టేశారని, ఆ ఎంపీ తనపై పడిపోయారని, దాంతో తాను కింద తరువాయి 2 వ పేజీలో...

ఇక్కడ తిట్లాట..

అసెంబ్లీలో దొంగ వర్సెస్ యూజ్ లెస్ ఫెలో

అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం

దొంగ అంటూ సభలో కాంగ్రెస్ నేతల కామెంట్

ఎవడయ్యా యూజ్ లెస్ ఫెలో.. అన్న హరీశ్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు తిట్లాటగా మారాయి. అధికార పక్షం, ప్రతిపక్షం మాటల యుద్ధానికి దిగింది. రాష్ట్ర అప్పులపై గురువారం చర్చ జరుగుతుండగా.. కాంగ్రెస్ నేతలు రన్నింగ్ కామెంట్రీ చేస్తూ.. ఎవరో ఓ నేత దొంగ అని సంబోధించారు. అది హరీశ్‌రావు చెవిన పడటంతో.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'ఎవడయ్యా యూజ్ లెస్ ఫెలో.. దొంగ అన్నది' అని నిప్పులు చెరిగారు. హరీశ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో తనను దొంగ అని అంటేనే, తాను యూజ్ లెస్ ఫెలో అని అన్నానని వివరించారు. ఈ క్రమంలో స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు.. కాంగ్రెస్ సభ్యులు అన్న మాటలు మైక్‌లో మాట్లాడలేదని, అది ఎవరికి వినబడలేదని.. కానీ హరీశ్‌రావు మైక్‌లో మాట్లాడింది అందరికీ వినిపించిందని అన్నారు. దీనిపై స్పందించిన హరీశ్.... తనను అన్న సభ్యుడిని (శ్రీధర్ బాబు సమర్థిస్తున్నారా అని నిలదీశారు. మరోసారి రన్నింగ్ కామెంట్రీ చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశించి.. 'రాజగోపాల్‌రెడ్డి.. మీరు హోమ్ మినిస్టర్ అయ్యాక మైక్ ఇస్తారు. ఇప్పుడు మీకు ఎలిజిబులిటీ లేదు. మీరు తరువాయి 2 వ పేజీలో...

క్యాన్సర్‌కు వ్యాక్సిన్!

అభివృద్ధి చేసిన రష్యా

వైద్య రంగంలో అద్భుతం

ఫ్రీగా పంపిణీకి నిర్ణయం!

జనవరిలో రష్యన్ మార్కెట్‌లోకి

5

భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు

80వేల దిగువకు చేరిన సెన్సెక్స్

5

ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ

దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం

5

ఈ-కార్ రేసింగ్..

ఏ1గా కేటీఆర్

55 కోట్ల అవినీతిపై ఏసీబీ కేసు

ఏ2గా ఐఏఎస్ అర్వింద్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి పేర్లు

హైదరాబాద్,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం తరువాయి 2 వ పేజీలో...

ఈ-రేస్‌పై అసెంబ్లీలో చర్చ పెట్టాలి

- ప్రజలకు వాస్తవాలు తెలియాలి
- చర్చ జరిగితే అన్ని విషయాలు వివరిస్తా
- ఏసీబీ కేసు నమోదుపై కేటీఆర్ స్పందన
- రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే కేసులు
- ప్రభుత్వంపై హరీష్ రావు ఆగ్రహం

హైదరాబాద్,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ తనపై కేసు నమోదు చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలని అన్నారు. సమాధానం చెప్పేందుకు తాను తరువాయి 2 వ పేజీలో...

ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

అవినీతి అక్రమాలను వెలికి తీస్తాం

అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన

ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందు కు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తు న్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణ కు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానా లు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్‌రావు కోరడం అభినందనీయమని అన్నారు.

2

కాంగ్రెస్ పార్టీవి ద్వంద్వ ప్రమాణాలు

- అదానీకి, మోదీకి వ్యతిరేకంగా మీరు పోరాడుతున్నారు
- తెలంగాణలో అందుకు పూర్తి భిన్నంగా మీ పార్టీ సిఎం చర్యలు
- అదానీ మీకు శత్రువు, రేవంత్‌కు మిత్రుడా?
- అదానీ గ్రూప్‌కు మీ ముఖ్యమంత్రి రెడ్ కార్పెట్ పరిచారు

2

తెలంగాణ ప్రజల తరపున రాహుల్‌కు కేటీఆర్ లేఖ

నటుడు మోహన్‌బాబుకు షాక్

ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

3

అమెరికా వీసా దరఖాస్తుల్లో నిరీక్షణకు తెర

వీసా నిబంధనలు సులభతరం

5

ఆర్థిక సంక్షోభంలో తెలంగాణ

అధికారమిచ్చిన పాపానికి ప్రజల నెత్తిన అప్పుల భారం

ధనిక రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రంగా మార్చేశారు

కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజం

సంక్రాంతి తర్వాత ఉద్యమాలు చేపడతామని వెల్లడి

2

మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు

ఋషి దినపత్రిక కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా పనిచేయుటకు మండలాల వారీగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్న యువకులు 9666711515 నంబర్‌కు వాట్సాప్ ద్వారా, rhushinews@gmail.com మెయిల్‌కు బయో డేటా పంపగలరు.

మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించనున్నారు.

పది పరీక్షల టైం టేబుల్ ఇదే..

మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్
మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్)
మార్చి 26(బుధవారం) గణితం
మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్)
మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్)
ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్
ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1
ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2

అక్కడ కొట్లాట..

మొదటి పేజీ తరువాయి

పడిపోయినట్లు బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తెలిపారు. రాహుల్ గాంధీ ఎంపీని తోసివేసిన సమయంలో తాను మెట్ల వద్ద నిల్చున్నానని చెప్పారు. 'మా పార్టీ రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాడి చేయడం, దాడికి ప్రేరేపించారని ఫిర్యాదులో పేర్కొంది. నిరసన సమయంలో ఏం జరిగిందో ఎంపీలు ఇప్పటికే చెప్పారు" అని భాజపా నేత అనురాగ్ ఠాకూర్ గురువారం వెల్లడించారు. 'ఇలాంటి వైఖరి ఆమోదయోగ్యమైందికాదు. అలాగే నేరపూరితమైంది కూడా. అందుకే ఈ రోజు మేమంతా వచ్చి ఫిర్యాదు చేశాం. పార్లమెంట్‌లోకి శాంతియుతంగా ప్రవేశించేందుకు భద్రతా సిబ్బంది ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించారు. ఆ దారిలో వెళ్లాలని పదేపదే అభ్యర్థించారు. కానీ రాహుల్ మాత్రం ఆ అభ్యర్థనను తిరస్కరించారు' అని మరో ఎంపీ బన్సూరీ స్వరాజ్ వెల్లడించారు. అయితే, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చేందుకే బీజేపీ ఈ ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

ఇక్కడ తిట్లాట..

మొదటి పేజీ తరువాయి

హోం మంత్రి కావాలి. ఐ విష్ యూ షుడ్ హోమ్ మినిస్టర్' అని హరీశ్ సెటైర్లు వేశారు. స్పందించిన రాజగోపాల్‌రెడ్డి.. హరీశ్‌రావు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, హరీశ్ రావు వ్యాఖ్యలను రికార్డులో నుంచి స్పీకర్ తొలగించటం గమనార్హం.

ఆర్థిక సంక్షోభంలో తెలంగాణ

- అధికారమిచ్చిన పాపానికి ప్రజల నెత్తిన అప్పుల భారం

- ధనిక రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రంగా మార్చేశారు

- కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజం

- సంక్రాంతి తర్వాత ఉద్యమాలు చేపడతామని వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లే దుస్థితి వస్తోందని కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా అప్పులపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్.. అప్పులపై విమర్శలు చేసుకోవడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. 'తెలంగాణ ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టిన పాపానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మోయలేని అప్పుల భారాన్ని మోపాయి. బీఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో రూ.6,71,756 కోట్ల అప్పు చేసినట్లు ప్రభుత్వమే ప్రకటించింది. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనలో రూ.1,27,000 కోట్లకు పైగా అప్పులు చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా వెల్లడైంది. మొత్తంగా తెలంగాణ ప్రజల మీద ఈ రెండు పార్టీలు రూ.8 లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపి, ధనిక రాష్ట్రాన్ని కాస్త దివాలా రాష్ట్రంగా మార్చేశాయి. అప్పుల్లో కొట్టుమిట్టాడుతున్న తెలంగాణలో.. పన్నుల భారం మరింత పెరిగే అవకాశం ఉంది. పాత అప్పుల వడ్డీల కోసం ప్రభుత్వం కొత్త అప్పులు చేస్తోంది. పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడే పరిస్థితి ఏర్పడేలా ఉంది. ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే మేధావులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులతో పాటు తెలంగాణ శ్రేయస్సును కోరుకునే ప్రతి ఒక్కరు కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరును ఎండగట్టాలని బీజేపీ పక్షాన కోరుతున్నాను. ఈ విషయంలో ప్రజల్లో చైతన్యం తేవడంతో పాటు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉండేందుకు, రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి 6 గ్యారంటీలను అమలు చేయించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి తరువాత ఉద్యమాలను ఉధృతం చేస్తాం' అని పేర్కొన్నారు.

ఈ-కార్ రేసింగ్ ఏ1గా కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్స్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా

ఏ2

ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఎసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా-ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే ముమ్మందు ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్స్‌లో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

ఈ-రేస్‌పై అసెంబ్లీలో చర్చ పెట్టాలి

మొదటి పేజీ తరువాయి

సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. 'నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ధైర్యం, ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఉంటే ఫార్ములా ఈ రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి. ఫార్ములా ఈ రేస్‌లో కుంభకోణం జరిగిందని అంటున్నారు. చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మరోవైపు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని శాసనసభలో ప్రస్తావిస్తూ.. 'మేము ఏదైనా ప్రశ్నిస్తే మమ్మల్ని దబాయించి విచారణ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోంది. ఇదే కదా మీరు చేసేది. రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు.' అని మండిపడ్డారు. అటు, ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం స్పందించారు. రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తోన్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం రాజకీయ అమాయకత్వమే తప్ప మరొకటి కాదని కవిత పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీవి ద్వంద్వ ప్రమాణాలు

అదానీకి, మోదీకి వ్యతిరేకంగా మీరు పోరాడుతున్నారు

తెలంగాణలో అందుకు పూర్తి భిన్నంగా మీ పార్టీ సిఎం చర్యలు

అదానీ మీకు శత్రువు, రేవంత్‌కు మిత్రుడా?

అదానీ గ్రూప్‌కు మీ ముఖ్యమంత్రి రెడ్ కార్పెట్ పరిచారు

తెలంగాణ ప్రజల తరపున రాహుల్‌కు కేటీఆర్ లేఖ

హైదరాబాద్,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని దీనిపై తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. లేఖలో ఏం చెప్పారంటే..." కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న వైరుధ్య, ద్వంద్వ ప్రమాణాలకు సమాధానాలు కోరాలని తెలంగాణ ప్రజల తరపున నేను లేఖ రాస్తున్నారు. గౌతమ్ అదానీకి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా మీరు, మీ పార్టీ నేతలు దేశ వ్యాప్తంగా పోరాడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలంగాణలో మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. గౌతమ్ అదానీ, కేంద్రప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు డిసెంబర్ 18న తెలంగాణ పీసీసీ 'చలో రాజ్ భవన్' కార్యక్రమం చేపట్టింది. అదానీకి వ్యతిరేకంగా యుద్ధం అని పార్టీ పిలుపు ఇస్తుంటే తెలంగాణలో మీ ముఖ్యమంత్రి అదానీ గ్రూప్‌కు రెడ్ కార్పెట్ పరిచారు. గౌతమ్ అదానీని రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికడమే కాకుండా అదానీ గ్రూప్‌కు పెట్టుబడులు, ప్రాజెక్టులకు ప్రక్రియను సులభతరం చేశారు. గత జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నంలో, విద్యుత్ బిల్లుల వసూలు ప్రాజెక్టును అదానీకి అప్పగించాలని యోచిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఇది మీ పార్టీ నిబద్ధతను ప్రశ్నిస్తోంది. మీ పార్టీ క్రోనీ క్యాపిటలిజానికి, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతుంటే వంత్ రెడ్డి భారీ విరాళాన్ని ఎందుకు స్వీకరించారు. గౌతమ్ అదానీ నుంచి 100 కోట్లు తీసుకోవడం క్విడ్ ప్రోకో కాదా? ఈ అపవిత్ర ఒప్పందాన్ని %దీ=ా% బహిర్గతం చేసిన తర్వాతే ఆ విరాళాన్ని రేవంత్ తిరిగి ఇచ్చేశారు. సీక్రెట్‌గా తీసుకోవడం దొరికినప్పుడే వాటిని ఇచ్చేయడం, అవినీతికి వ్యతిరేకంగా పోరాదాలన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచన ఇదేనా? ఇది అంతటితో ఆగలేదు. క్యాబినెట్ మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లో భూముల ఒప్పందాలను ఖరారు చేసేందుకు అదానీ గ్రూప్ ప్రతినిధులను స్టార్ హోటళ్లలో కలిశారు. ఈ బ్యాక్‌రూమ్ డీలింగ్‌లు మీ పబ్లిక్ స్టంట్‌లకు విరుద్ధంగా ఉంటోంది. ఒకవైపు మీరు అదానీని అవినీతికి చిహ్నంగా చూపించి, ఆయనను మోడీ 'క్రోనీ క్యాపిటలిస్ట్' అని అంటున్నారు. మరోవైపు అదే అదానీని తెలంగాణలోని మీ ముఖ్యమంత్రి, మంత్రులు కౌగిలించుకుంటున్నా రు. ఈ ద్వంద్వ ప్రమాణం, నిజంగా అదానీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతోందా లేదా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందాఅనే అనుమానం కలుగుతుంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారా లేక బీజేపీకి, దాని కార్పొరేట్ మిత్రులకు ప్రాక్సీగా వ్యవహరిస్తున్నారా? తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. తెలంగాణ, దేశ ప్రజలు గమనిస్తున్నారు. మీరు వచ్చి మీ వైఖరిని స్పష్టం చేయాల్సిన సమయం ఇదే.అదానీతో 'దోస్తీ'పై మీ ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తారా లేదా ఆయన స్వార్థ ప్రయోజనాల కోసం మౌనంగా ఉంటారా? దీన్ని తెలంగాణ ప్రజలు ఇక సహించరు. అని కేటీఆర్ రాసుకొచ్చారు.

ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

అవినీతి అక్రమాలను వెలికి తీస్తాం

అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన

హైదరాబాద్,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి):ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

క్యాన్సర్‌కు వ్యాక్సిన్!

అభివృద్ధి చేసిన రష్యా.. వైద్య రంగంలో అద్భుతం.. ఫ్రీగా పంపిణీకి నిర్ణయం!.. జనవరిలో రష్యన్ మార్కెట్‌లోకి

గామాలియా,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): క్యాన్సర్ కేసులు ఇప్పుడు ప్రతిచోటా నమోదవుతున్నాయి. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందిస్తేనే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. అయితే ఇప్పుడు రష్యా క్యాన్సర్ కోసం ప్రత్యేక వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. ఎంఆర్ఎంఏ ఆధారితంగా రూపొందించిన వ్యాక్సిన్ క్యాన్సర్‌తో పోరాడుతుందని రష్యా చెబుతోంది. విశేషమేమిటంటే ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ఇస్తామని రష్యా ప్రకటించింది. రష్యా అభివృద్ధి చేసిన ఎంఆర్ఎంఏ ఆధారిత క్యాన్సర్ వ్యాక్సిన్ 2025 ప్రారంభంలో విడుదల కానుంది. క్యాన్సర్ వ్యాక్సిన్ విడుదలైన వెంటనే రష్యన్ మార్కెట్‌లో అందుబాటులో ఉంటుంది. రష్యాలోని రేడియల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంలో ఒక ముఖ్యమైన ప్రకటనను విడుదల చేసింది. వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో క్యాన్సర్ కణితుల పెరుగుదలను నియంత్రించిందని తెలిపింది. ఈ వ్యాక్సిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులలో కణితులను నియంత్రించడంలో, వాటిని క్యాన్సర్ రహితంగా మార్చడంలో సహాయపడిందని గామాలియా నేషనల్ రీసెర్చ్ సెంటర్‌లోని ఎపిడెమియాలజీ, మైక్రోబయాలజీ డైరెక్టర్ అలెగ్జాండర్ గింట్స్‌బర్గ్ తెలిపారు. అనేక పరిశోధన సంస్థలు సమష్టి కృషితో క్యాన్సర్ వ్యాక్సిన్‌ను రూపొందించినట్టుగా శాస్త్రవేత్తలు ప్రకటించారు. క్లినికల్ ట్రయల్స్‌లో కణితి పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు మెటాస్టాసిస్ అంటే వ్యాధికారక ఏజెంట్‌ను నిరోధించిందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ రోగికి క్యాన్సర్‌తో పోరాడే యాంటీబాడీని, రోగనిరోధక శక్తిని అందిస్తుంది. ఇది క్యాన్సర్ కణాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలతో పోరాడే ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడం ద్వారా, ఇది కణితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. గర్భాశయ క్యాన్సర్‌తో సహా అనేక ప్రాణాంతక, ప్రమాదకరమైన కణితి కణాలకు వ్యతిరేకంగా కూడా ఈ టీకా ప్రభావవంతంగా ఉంటుందని రష్యా అంటోంది. వైద్యరంగంలో క్యాన్సర్ వ్యాక్సిన్ అనేది ఒక ప్రధాన మైలురాయి కానుంది. అనేక దేశాలు క్యాన్సర్‌తో పోరాడటానికి టీకాలు, మందులను అభివృద్ధి చేస్తున్నాయి. అయితే అవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. రష్యా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోతు న్నారు. రష్యా ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉంటుంది.ఈ ఏడాది ప్రారంభంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రకటన చేశారు. క్యాన్సర్‌తో పోరాడే వ్యాక్సిన్‌ను రష్యా అభివృద్ధి చేసిందని చెప్పారు. ఈ వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో మంచి ఫలితాలను చూపిందన్నారు. ఈ వ్యాక్సిన్‌ని అభివృద్ధి చేయడంలో దాదాపు విజయం సాధించామని తెలిపారు. ఇప్పుడు తాజాగా క్యాన్సర్ వ్యాక్సిన్ గురించి రష్యా ప్రకటన చేసింది.

ఫార్ములా-ఈ కార్ల రేసు.. జరిగిందిదీ..!

హైదరాబాద్,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కిలోమీటర్ల ట్రాక్‌లో 2023 ఫిబ్రవరి 10,11 తేదీల్లో నిర్వహించిన మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీకి దేశ వ్యాప్తంగా అభిమానులు హాజరయ్యారు. అది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరో మారు నిర్వహించాలని భావించారు. అయితే 2023 డిసెంబర్‌లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఫార్ములా-ఈ ఆపరేషన్స్ ప్రకటించింది. దాంతో సెషన్ రద్దు అయ్యింది.ఈ పోటీల నిర్వహణలో ఉల్లంఘనలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. బోర్డు, ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండా రూ. 55 కోట్లను విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు చేయడం ప్రధాన అభియోగం. దీనిపై వివరణ ఇవ్వాలని గతంలో పురపాలకశాఖ బాధ్యతలు నిర్వహించిన సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మెమో సైతం జారీ చేశారు. సీఎస్ మెమోకు సమాధానం ఇచ్చిన అర్వింద్ కుమార్ ప్రక్రియ త్వరగా జరగాలన్న ఉద్దేశంతోనే చెల్లింపులు చేశామని పురపాలక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోనే జరిగిందని వివరణ ఇచ్చారు. ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్, పురపాలకశాఖ మధ్య 2022 అక్టోబర్ 25న త్రైపాక్షిక ఒప్పందం కింద లాంగ్-ఫాం ఎల్ఎఫ్ఏ జరిగిందని ఆయన తెలిపారు. 9,10,11,12 సీజన్ల కార్ రేసులు నిర్వహించేలా ఈ ఒప్పందం కుదరిందని తెలిపారు. తొమ్మిదో సీజన్ కార్ రేస్‌ను 2023 ఫిబ్రవరి 10,

11 తేదీల్లో హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో నిర్వహించారని అప్పటి పురపాలకశాఖ మంత్రి ఆమోదంతోనే ఒప్పందం కుదిరిందని, శాఖాధిపతిగా తాను ఎంఓయూ చేశానని అర్వింద్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి సీజన్‌లో పెట్టుబడి పెడతానన్న ప్రమోటర్ తొలి సీజన్‌లో తనకు నష్టం వచ్చిందంటూ లేఖలు రాసినట్లు పురపాలకశాఖ పేర్కొంది. పదో సీజన్‌కు వచ్చే సరికి ప్రమోటర్‌గా ఉండేందుకు ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్ ముందుకు రాలేదు. ఒప్పందాన్ని రద్దు చేసుకోలేదు. హైదరాబాద్‌లో రేసు నిర్వహించేందుకు ఎఫ్ఈఓ ఆసక్తి చూపిందని, తగిన సమయం లేదనందువల్ల ప్రత్యామ్నాయ ప్రమోటర్‌ను ఖరారు చేయడంలో జాప్యం జరుగుతున్నందున పదో సీజన్ నిర్వహణపై ముందుకెళ్లాలని పురపాలక శాఖ మంత్రి సూచించారని వివరించారు. నిధుల చెల్లింపునకు సంబంధించి సెప్టెంబర్ 25న ఎఫ్ఈఓ నుంచి వచ్చిన మెయిల్ ఆధారంగా 2023 సెప్టెంబర్ 27న మంత్రికి ఫైల్‌ను సర్క్యులేట్ చేసి హెచ్ఎండీఏను ప్రమోటర్‌గా, హోస్ట్ సిటీగా చేర్చామన్న ఆయన తర్వాత ప్రమోటర్‌తో ఎఫ్ఈఓ ఒప్పందాన్ని రద్దు చేసుకొందని పేర్కొన్నారు. దీంతో త్రైపాక్షిక ఒప్పందం కాస్తా ఎఫ్ఈఓ, హెచ్ఎండీఏల మధ్య ద్వైపాక్షిక ఒప్పందంగా మారినట్లైంది. ఎఫ్ఈఓకు అక్టోబర్ ఐదో తేదీన 23 కోట్లు, 11న మరో రూ. 23 కోట్లు కలిపి మొత్తం రూ. 46 కోట్లను హెచ్ఎండీఏ నుంచి చెల్లించారు. పన్నుల కింద మరో రూ. 9 కోట్లు కూడా హెచ్ఎండీఏ చెల్లించింది. రేసులో హెచ్ఎండీఏ ప్రమోటర్‌గా చేరినా అందుకు బోర్డు ఆమోదం తీసుకోలేదని ప్రభుత్వం గుర్తించింది. ఎఫ్ఈఓ, హెచ్ఎండీఏ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం 2023 అక్టోబర్ 30న కుదిరింది. దాని కంటే ముందే హెచ్ఎండీఏ డబ్బులు చెల్లించింది. అక్టోబర్ 11న రెండో దఫాగా రూ. 23 కోట్లు చెల్లించడానికి ముందే ఎన్నికల షెడ్యూల్ వెలువడిందని, అయిప్పటికీ ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోలేదని ప్రభుత్వం గుర్తించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరో వైపు రూ. 43 కోట్లను పౌండ్లుగా మార్చి ఎఫ్ఈఓకు చెల్లించిందని, ఇలా చెల్లించాలంటే రిజర్వ్ బ్యాంకు అనుమతి అవసరమని, అనుమతి తీసుకోపోవడం ఉల్లంఘనల కిందకు వస్తుందని ఏసీబీకి ఇచ్చిన ఫిర్యాదులో పురపాలకశాఖ పేర్కొంది. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం, నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఈ అంశంపై విచారణ చేపట్టాలని అవినీతి నిరోధక శాఖకు అక్టోబర్ నెల చివరి వారంలో పురపాలకశాఖ లేఖ రాసింది. అటు హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రతిష్ట పెంచేందుకు ఫార్ములా-ఈ రేసును తీసుకొచ్చేందుకు ఎంతగానో కృషి చేశామన్న అప్పటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ తదుపరి సెషన్ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదన్న ఉద్దేశంతోనే తాము నిధుల చెల్లింపుపై నిర్ణయం తీసుకున్నామని మీడియాకు తెలిపారు. పురపాలక శాఖ మంత్రిగా, హెచ్ఎండీఏ వైస్ ఛైర్మన్‌గా తాను అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్‌గా ఉన్న అర్వింద్ కుమార్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. హెచ్ఎండీఏకు ఛైర్మన్‌గా ఉన్న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతి కూడా ఉందని తెలిపారు. ఇందులో ఎలాంటి తప్పు లేదని త్రైపాక్షిక ఒప్పందంలోని సంస్థ తప్పుకోవడంతో రేసు నిర్వహణ కోసం నిర్ణయం తీసుకున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకోలేదని, ఎక్కడా దుర్వినియోగం జరగలేదని ఆయన వివరించారు.విచారణ కోరుతూ ఏసీబీకి లేఖ వచ్చినప్పటికీ బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి విచారణ జరపాలంటే వారి స్థాయిని బట్టి ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంది.

మరోమారు హైడ్రా దూకుడు

అల్మాపురి టౌన్‌షిప్‌లో అక్రమ షట్టర్ల కూల్చివేత

హైదరాబాద్,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మణికొండ మున్సిపాలిటీలో దూకుడు పెంచింది. హైదరాబాద్ మణికొండలోని అల్మాపురి టౌన్‌షిప్‌లో హైడ్రా చర్యలు చేపట్టింది. మార్నింగ్ రాగా అపార్టుమెంట్‌లో నిబంధనలకు విరుద్ధంగా షట్టర్లు వేసి దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు షట్టర్లను తొలగించారు. దీంతో హైడ్రా, పోలీసులను మార్నింగ్ రాగా అపార్టుమెంట్ వాసులు అడ్డుకున్నారు.గత నెల 27న మణికొండ మున్సిపల్ అధికారులు ఇక్కడి వారికి నోటీసులు ఇచ్చారు. 7 రోజుల్లో షట్టర్లు తొలగించాలని అందులో పేర్కొన్నారు. నోటీసులకు స్పందించక పోవడంతో తాజాగా గురువారం షట్టర్లను తొలగించారు. ఇందుకు హైడ్రా సాయం తీసుకున్నారు. అల్మాపురి కాలనీ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ షెట్టర్స్ ను అధికారులు తొలగించారు. రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో గత వారం హైడ్రా కమిషనర్ రంగనాథన్ అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను గురువారం తొలగించారు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.

విద్యార్థికి గాయాల ఘటనలో ప్రిన్సిపాల్ సస్పెన్షన్

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): రాగిజావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటనలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్‌ను యాదాద్రి, భువనగిరి జిల్లా కలెక్టర్ గురువారం సస్పెన్షన్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు అతడిపై చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నల్లగొండ జిల్లా గట్టుప్పల్ గ్రామానికి చెందిన శివరాత్రి సామెల్ బుధవారం రోజు ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు తొటి విద్యార్థులకు సర్వ్ చేస్తుండగా రాగి జావ జారీపడి కాళ్ల మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో విద్యార్థి మదన్, వంట మనిషి బోయ ఇందిరకు గాయాలయ్యాయి. సర్వేల్ గురుకులంలో 650 మంది చదువుతుండగా కేవలం ఆరుగురు వంట మనుషులు మాత్రమే ఉన్నారు. ఇంతమందికి సర్వ్ చేయడం ఇబ్బందిగా మారడంతో ప్రిన్సిపాల్ ప్రతి రోజూ విద్యార్థులతోనే పనిచేయిస్తున్నారు. విద్యార్థికి గాయాలైన విషయం తెలియడం తో మిగిలిన విద్యార్థుల తల్లిదం డ్రులు ఆందోళనతో పాఠశాలకు చేరుకున్నారు. మెనూలో లేని రాగి జావను వడ్డించడం చూస్తే గురుకుల పాఠశాలలో రోజూ మెనూ పాటించడం లేదని తెలుస్తున్నది. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, చదువులు కూడా సరిగ్గా చెప్ప డం లేదని, రోజూ ఎనిమిదో తరగతి విద్యార్థులతో డైనింగ్ హాల్‌లో పనులు చేయిస్తున్నారని పలువురు విద్యార్థులు ఆరోపించారు.

మొగిలయ్య పాట తెలంగాణ బలగాన్ని చాటింది: కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): జానపద కళాకారుడు బలగం మొగులయ్య మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పాటకు చలించని హృదయం లేదన్నారు. పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించారని చెప్పారు. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తుచేశారన్నారు. మొగులయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారని చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. 'నీ పాటకు చెమర్చని కళ్ళు లేవు, చలించని హృదయం లేదు. నీపాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించావ్. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తు చేసింది. మొగులన్నా.. నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది. మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపింది. మొగులయ్య గారు మరణించినా పాట రూపంలో బతికే ఉంటారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలి' అని ట్వీట్ చేశారు.

తిరుమలలో భక్తులకు మధ్య వ్యత్యాసం మంచిది కాదు : శ్రీనివాస్‌గౌడ్

అమరావతి,డిసెంబర్ 19 (ఆర్ఎన్ఎ): తిరుమలకు వచ్చే భక్తుల మధ్య వ్యత్యాసం చూపిస్తే అది మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం శ్రీనివాస్‌గౌడ్ తిరుమలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కుల ను చెల్లించుకున్నారు. ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో అవలంభిస్తున్న వైఖరిని తప్పుబట్టారు. దర్శనాలు, గదుల కేటాయింపులో తెలంగాణ భక్తులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఏకైక అనుసంధానం తిరుమలేనని పేర్కొన్నారు. గడచిన పది సంవత్సరాల తరువాత ఇరురాష్ట్రాల ప్రజలను టీటీడీ సమానంగా చూడడం లేదని ఆరోపించారు.

పెద్దపూర్ గురుకులంలో విద్యార్థిని కరిచిన పాము

జగిత్యాల,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థి పాము కాటుకు గురయ్యాడు. గురువారం ఉదయం ఎనిమిదో తరగతి చదువుతున్న యశ్వంత్ అనే విద్యార్థిని పాము కాటేసింది. దీంతో స్కూల్ ప్రిన్సిపల్ అతడిని కోరుట్ల దవాఖానకు తరలించారు. బుధవారం ఇదే స్కూల్‌లో ఓంకార్ అఖిల్ అనే విద్యార్థిని పాము కరిచిన విషయం తెలిసిందే. యశ్వంత్ ఉదయం నిద్రలేచేసరికి కాలుకు గాయమై ఉంది. దురదలు రావడంతో విషయాన్ని ప్రిన్సిపల్‌కు చెప్పాడు. దీంతో యశ్వంత్‌ను కోరుట్ల పట్టణంలోని దవాఖానకు తరలించారు. అక్కడ టెస్టులు చేయగా పాము కాటేసినట్లు తేలింది. ప్రస్తుతం అతనికి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఈ గురుకుల పాఠశాలలో పాములు ఆరుగురిని కాటేశాయి. వారిలో ఇద్దరు మృతి చెందారు. వరుస పాము కాటు ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం : కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్ఎంసీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్ఎస్ తరఫున సవరణలు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అసరమైతే సభలో డివిజన్‌కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. నవంబర్‌లోగా కులగణన పూర్తి చేస్తామని అధికాం పార్టీ చెప్పిందన్నారు. కులగణనపై తేల్చకుండా చట్ట సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రస్తావించకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు.

మోహన్‌బాబుకు షాక్

ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): సినీ నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో షాక్ తగిలింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు న్యాయవాదులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. కనీసం మోహన్‌బాబును సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాది కోర్టును కోరగా న్యాయమూర్తి అంగీకరించలేదు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాదివేడి వాదనలు జరిగాయి. హత్యా యత్నం కేసు పెట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని మోహన్ బాబు కలిశారని ప్రతివాది తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

సోమేశ్‌పై కమిషన్ సీరియస్

పిలిచిన వెంటనే రాకపోవడంపై ఛైర్మన్ ఆగ్రహం

కాళేశ్వరంపై సోమేశ్, స్మితకు ప్రశ్నల వర్షం

ఆనాటి విషయాలు జ్ఞాపకం లేదని వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్ అయ్యింది. పిలిచిన వెంటనే విచారణ హాల్లోకి రాకపోవడంపై కమిషన్ ఛైర్మన్ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. తరువాత బ్యారేజ్‌లకు సంబంధించి అనుమతుల విషయంలో ప్రశ్నలు సంధించారు. కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు కొనసాగింది. గురువారం రిటైర్డ్ ఐఏఎస్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్, గత సీఎంవోలో కీలకంగా పనిచేసిన స్మిత సబర్వాల్ కమిషన్ ముందు విచారణకు వచ్చారు. ఓపెన్ కోర్టులో సోమేష్ కుమార్, స్మిత సబర్వాల్‌ను కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్న అధికారులు అందరికీ కూడా నోటీసులు ఇచ్చి అఫిడవిట్ తీసుకున్న కమిషన్ ఛైర్మన్.. ఇప్పుడు వారిని క్రాస్ ఎగ్జామిన్ చేసారు. అయితే మూడు బ్యారేజీల విషయంలో సీఎస్, ఇరిగేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు ఏమైనా డీల్ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. ఇరిగేషన్ సెక్రెటరీగా కొద్ది కాలమే ఉన్నానని.. చీఫ్ సెక్రెటరీగా ఉన్నప్పుడు కేబినెట్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లానని సోమేష్ కుమార్ చెప్పారు. సీఎస్‌గా ఉండి ఏ నిర్ణయమైనా కేబినెట్ అనుమతి ప్రకారమే తీసుకుంటాను అనడం కరెక్టా అని..

నిబంధనలకు వ్యతిరేకంగా మూడు బ్యారేజీల నిర్మాణాలు జరిగినట్లు ఏమైనా నోట్స్ గుర్తించారా అని కమిషన్ ప్రశ్నించింది. అయితే కమిషన్ అడిగేటువంటి ప్రశ్నలకు మాజీ సీఎస్ సూటిగా సమాధానం చెప్పలేదు. దీంతో సూటిగా సమాధానం చెప్పకపోవడంతో మాజీ సీఎస్‌పై కమిషన్ చీఫ్ సీరియస్ అయ్యారు.అడిగే ప్రశ్నలకు సూటిగా మాత్రమే సమాధానాలు చెప్పాలని సోమేశ్ కుమార్‌ను ఘోష్ హెచ్చరించారు. 'కమిషన్ ముందు హాజరయ్యారు... డిబేట్‌కు రాలేదు అడిగిన ప్రశ్నకు స్ట్రెయిట్ ఆన్సర్ ఇవ్వాలి' అంటూ కమిషన్ చురకలంటించింది. సీఎస్‌గా ఉన్నప్పుడు మూడు బ్యారేజీల విషయంలో ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తించారా అని కమిషన్ చీఫ్ అడగా.. కమిషన్ అడిగిన ప్రశ్నలకు గుర్తుకులేదు, మర్చిపోయాను, చాలా సంవత్సరాలు అయింది అని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. అంతకుముందు ఐఏఎస్ అధికారిని స్మితను కమిషన్ బహిరంగంగా విచారించింది. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్‌లో నిర్మాణం, అనుమతులపై స్మితాను ఘోష్ ప్రశ్నించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జీఓలు వచ్చాయా అని స్మితను ప్రశ్నించగా.. తనకు తెలియదని స్మితా సబర్వాల్ సమాధానం ఇచ్చారు. ఆనాడు సీఎంవోల పనిచేసినప్పటికీ తన పాత్ర లిమిటెడ్‌నే అని చెప్పుకొచ్చారు. ఆనాడు నిర్మాణ సమయంలో తప్పిదాలు జరిగితే అందుకు సంబంధించిన సమాచారాన్ని సీఎంకు ఇవ్వడమే తన పని అని తెలిపారు. ఎక్కడైతే ప్రాజెక్టులు, బ్యారేజ్‌ల నిర్మాణం జరిగిందో ఆయా జిల్లాలకు కలెక్టర్లతో కోఆర్డినేట్ చేసుకోవడం, సమాచారం సేకరించడం.. సీఎంవో నుంచి సమాచారాన్ని కలెక్టర్లకు చేరవేయడం మాత్రమే తన విధి అని తెలిపారు. తన రోల్ చాలా లిమిటెడ్ మాత్ర అనే సమాధానాన్ని కమిషన్‌కు స్మిత సబర్వాల్ చెప్పారు. రెండు రోజుల పాటు కమిషన్ విచారణ పూర్తి అయ్యింది. శుక్రవారం మరికొంత మంది అధికారులను విచారించనున్నారు. అనంతరం ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన ఆనాటి ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులకు కమిషన్ నోటీసులు ఇచ్చి.. విచారణకు పిలిచే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

వడ్డీలు కట్టలేక చస్తున్నాం

బీఆర్ఎస్ చేసిన అప్పుల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు

ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి

అప్పులపై సభను తప్పదోవ పట్టిస్తున్నారన్న హరీష్

హైదరాబాద్,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థి తిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులక న్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించా ల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నార ని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు.

కొడంగల్‌లో మెడికల్ కాలేజీ..

వచ్చే ఏడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభం

మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి కొడంగల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభిస్తామని చెప్పారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగానికి సంబంధించి శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ ఏడాది 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించామని మంత్రి దామోదర గుర్తు చేశారు. ఒక్కో కాలేజీలో 50 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అన్ని కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫాకల్టీని నియమించామని స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీతో తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 35కు చేరుకోనుంది. కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 ఎంబీబీఎస్ సీట్లతో పాటు 60 బీఎస్సీ నర్సింగ్, 50 ఫిజియోథెరపీ, 30 పారామెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. మెడికల్ కాలేజీ , నర్సింగ్ కాలేజీ, ఫిజియోథెరపీ కళాశాలలతో పాటు 220 పడకల టీచింగ్ హాస్పటల్ నిర్మాణం కోసం రూ.224.50 కోట్లు మంజూరు చేస్తూ.. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. వైద్య కళాశాల భవనాలను రూ.124.5 కోట్లతో నిర్మిస్తారు. నర్సింగ్ కాలేజీ భవనాలను రూ.46 కోట్లతో, ఫిజియోథెరపీ కళాశాల భవనాలను రూ.27 కోట్లతో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో 220 పడకల ఆసుపత్రిని రూ.27 కోట్లతో టీఎస్ఎం ఎస్ఐడీసీ నిర్మిస్తుంది. విద్యార్థుల కోసం పూర్తిస్థాయిలో హాస్టళ్లను కూడా నిర్మిస్తారు. కొత్త కళాశాలల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఎంఈ, ఇతర విభాగాధిపతులను వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశించింది. ప్రతి ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ క

31 వేల కోట్లతో అమరావతి నిర్మాణ పనులు

ప్రపంచబ్యాంక్ నుంచి 15వేల కోట్లు మంజూరు

జల్‌జీవన్ మిషన్ కింద స్వచ్ఛమైన తాగునీరు

గ్రామకంఠ భూముల సర్వేకు ఫీజుల మినహాయింపు

జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం

ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

అమరావతి,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): అమరావతిని ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థతో ముందుకెళ్లేందుకు సిద్ధమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇప్పటికే మొత్తం 31 వేల కోట్లు రూపాయలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిధులను ఉపయోగించి రాజధాని నిర్మాణం ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. 'అమరావతికి దేశవ్యాప్తంగా పర్యాటక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రానికి విభిన్నమైన ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతానికి ఆర్థిక సంబంధిత అనుమతులు, భూముల స్వాధీనం, నిర్మాణ రంగంలోని ఒప్పందాలు మొదలైన వాటిపై పరిశీలన జరుగుతోందన్నారు. అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ, ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తామని ఆయన అన్నారు. అమరావతిని ఒక సమగ్ర నగరంగా, ఆధునిక వసతులతో కూడిన మల్టీ-డెమెన్షనల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేసినట్లు చెప్పారు. 31 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్న ఆయన, ఈ నిధుల కోసం ఎలాంటి ఆర్థిక సమస్యలు రావని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్లు, హడ్కో నుంచి 16 వేల కోట్లు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ప్రపంచ బ్యాంక్ దీనికిఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ నిర్మాణంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. దీంతోపాటు అసెంబ్లీ భవనాలు లోపల ఎలా ఉన్నాయనేది చూడాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణ పనులు మరో 30 రోజుల్లో ప్రారంభమవుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్రపడింది.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్ నిర్ణయాలను వివరించారు.. జల్ జీవన్ మిషన్ పథకం అమలు జరగకపోవడం గత ప్రభుత్వం చేసిన నష్టానికి ఉదాహరణగా పేర్కొన్న ఆయన.. లక్ష నుంచి లక్షన్నరకి ప్రతిపాదనలు పంపించాయి కేరళ లాంటి చిన్న రాష్ట్రాలు సైతం జలజీవన్ మిషన్ కి.. కానీ, పరిశుభ్రమైన నీటికి లక్షలాది ప్రజలు దూరమయ్యారని తెలిపారు.. అయితే, 25 శాతం కంటే తక్కువ పనులు 11,400 కోట్లు.. వాటికి రీటెండరింగ్ జరుగుతుంది.. వాటికి కేబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు.. డోన్, ఉత్తానం, పులివెందులలో పనులు ప్రారంభించడానికి అనుమతులు ఇచ్చింది.. స్థిరమైన నీటి వనరులు వినియోగం ద్వారా త్రాగునీటి వసతి ఇవ్వాలన్నది జల్ జీవన్ మిషన్ ఉద్దేశం అన్నారు..ఇక, ఇప్పటి వరకూ డోలాయమానంలో ఉన్న అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నిధులు ఇచ్చాయి.. 45 ఇంజనీరింగ్ పనులు 33,137 కోట్లతో పూర్తి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.. గ్రామకంఠ భూముల సర్వే, రికార్డింగ్ లో 48,899 సబ్ డివిజన్ చేయడానికి అర్జీలు వచ్చాయి.. వాటికి ఫీజు రాయితీ ఇస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నా యన.. వరదల్లో ముంపుకు గురైనవారి రుణాలపై యూజర్ ఛార్జీలు ఎత్తివేయడానికి, రుణాలు రీషెడ్యూల్ చేయడానికి మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.. మార్క్ ఫెడ్ కు 1000 కోట్ల అదనపు రుణాన్ని పొందేందుకు ఆమోదం లభించింది.. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులకు రీడెండరింగ్ కు కేబినెట్ ఆమోదించింది.. హంద్రీనీవా కింద పుంగనూరు బ్రాంచి కెనాల్ కు పాత రేట్ల ప్రకారమే చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో బె÷ుఖఅ జాయింట్ వెంచర్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. 1.06 లక్షల ఉపాధి అవకాశాలు ఈ జాయింట్ వెంచర్ ద్వారా వస్తాయన్నారు.. మరోవైపు.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించనున్నాం.. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, కేజీబీవీల్లో ఈ పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు మంత్రి పార్థసారథి.. ఈ పథకాన్ని పునరుద్ధరించడం వల్ల 1.4 లక్షల మంది విద్యార్థులు ఉపయోగపడుతుందన్నారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూళ్లకు పుస్తకాల సరఫరాకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.. ప్రభుత్వ కాలేజీలలో సైతం జేఈఈ వంటి పరీక్షలకు కావాల్సి ఏర్పాటు చేస్తాం అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కేబినేట్‌లో ప్రధానంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి నిర్మాణం కోసం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. హడ్కో ద్వారా రూ.11వేల కోట్లు రుణం తీసుకునేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ ద్వారా రూ.5వేల కోట్ల రుణానికి ఆమోదం అభించింది. 45 పనులకు రూ.33వేల కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు సీఆర్‌డీఏకు అనుమతి ఇచ్చారు. బుడమేరు, పది జిల్లాల్లో ని వరద ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌కు ఆమోదం ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా రూ.వెయ్యి కోట్ల రుణానికి ఆమోదం ఇచ్చారు. పోలవరం ఎడమ కాల్వ రీటెండర్‌కు అనుమతి ఇచ్చారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు ఆమోదం తెలిపింది. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్‌టీపీసీ ద్వారా పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేస్తారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

బంగాళాఖాతంలో బలపడ్డ అల్పపీడనం

తీరంవైపు దూసుకుని వస్తున్న తుఫాన్.. తమిళనాడు, కోస్తాలకు భారీ వర్షసూచన

విశాఖపట్టణం,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కోస్తా తీరం వైపు దూసుకొస్తుంది. ఇది తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందింది. రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు వెళ్లనుంది. తర్వాత కోస్తా తీరం వెంబడి కదలనుంది. దీని ప్రభావంతో శుక్రవారం వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చు. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో తీరం వెంబడి గంటకు గరిష్ఠంగా 55 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. రాష్ట్రంలో తిరుపతి, బాపట్ల, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో బుధవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. వాతావరణ పరిస్థితుల మేరకు నవంబరు, డిసెంబరులో ఏర్పడే అల్పపీడనాలు తమిళనాడు సమీపంలో తీరం దాటతాయని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంతంలో తీరం దాటాల్సిన అల్పపీడనాలు తమిళనాడులో, తమిళనాడులో తీరం దాటాల్సిన అల్పపీడనాలు మన రాష్ట్రంలో దాటుతున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరున అండమాన్ సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని ఐరోపాకు చెందిన మోడల్ సూచిస్తోంది.బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని.. ముఖ్యంగా కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది..

యువత చేతిలోనే దేశ భవిష్యత్

కష్టపడితేనే విజయం సొంతం

విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు

కుప్పం పర్యటనలో విద్యార్థులతో భువనేశ్వరి

కుప్పం,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని.. కష్టపడితే విజయం సొంతమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రెండోరోజు కుప్పం పర్యటనలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోష కరమన్నారు. విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చని చెప్పారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే సీఎం చంద్రబాబే తనకు స్ఫూర్తి అన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని.. వారి నమ్మకాన్ని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఒకప్పు డు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లని.. ఆ తర్వాత పరిస్థితులు మారాయని చెప్పారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారన్నారు. విద్యార్థులను చూస్తుంటే తనకు కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయని భువనేశ్వరి అన్నారు. 'నేనూ మాలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి. నేను చదువుకుంటున్న సమయంలో 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారు. ఒక ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశాను. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలి. ఆటపాటలతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే రాదు.. కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. 'వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి' అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడిపడి ఉంటుందన్నారు. 'కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నా రు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి' అని వెల్లడించారు.

వైకాపా తీరుతో ఫైబర్‌నెట్ దివాళా

సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి వెల్లడి

అమరావతి,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): వైకాపా ప్రభుత్వం తీరుతో ఏపీ ఫైబర్‌నెట్ (ఏపీఎస్ఎఫ్ఎల్) ప్రస్తుతం దివాళా అంచున ఉందని ఆ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. దర్శకుడు రాంగోపాల్ వర్మకు అప్పటి అధికారులు అక్రమంగా రూ.2.10కోట్లు చెల్లించారని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ధరలకు ఇంట రెనెట్ సేవలలు అందించడమే లక్ష్యంగా 2016లో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారన్నారు. 2019 నాటికి 24వేల కి.మీ మేర కేబుల్ వేసి 10లక్షల కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ఇవాళ ఆ సంఖ్య 5లక్షలకు పడిపోయిందన్నారు. 'ఏపీ ఫైబర్‌నెట్ సంస్థలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోం ది. గత ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను వేధింపులకు గురిచేసింది. అప్పటి ఎండీ మధుసూదన్ అక్రమాలపై విచారణ జరి పి చర్యలు తీసుకుంటాం. వైకాపా నేతల అక్రమాలు బయటపడకుండా కీలక దస్త్రాలు మార్చే శారు. కీలక డాక్యుమెంట్లను వైకాపా విజయసాయిరెడ్డికి ఓ మహిళా ఉద్యోగి చేరవేశారు. మెను ఉద్యోగం నుంచి తొల గించాం. అనవసర ఖర్చులు తగ్గించుకుని నిధులు సమీకరిం చుకుంటాం. 'వ్యూహం' సినిమాను బైర్‌నెట్‌లో బెలికాస్ట్ చేసి అక్రమంగా దర్శకుడు రాంగోపాల్‌వర్మ (ఆర్జీవీ)కి చెల్లింపులు చేశారు. ఎక్కడా లేనివిధంగా అప్పటి అధికారులు వ్యవహరించారు.

ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం

చంద్రబాబు పాలనలో ప్రశ్నిస్తే కేసులు

స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయి

వైసీపీ కార్యకర్తలెవరూ భయపడొద్దు

వైసీపీ అధినేత జగన్ విమర్శలు

పోరుబాటకు సిద్ధం కావాలని పిలుపు

అమరావతి,డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): చంద్ర బాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. విజన్ పేరుతో రంగురంగుల కథలు చేస్తున్నారని.. బాబు విజన్ చూస్తే ఆశ్చర్యమేస్తుందని ఎద్దే వా చేశారు. ఉమ్మడి అనంతరపురం జిల్లాలోని నేతలతో సమావేశంలో మాట్లాడిన జగన్.. ఎన్డీఏ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.ఆరు నెలలకే చంద్రబాబు ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోందిని జగన్ వ్యాఖ్యానిం చారు. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదన్నారు. అబద్దాలు చెప్పడం, మోసం చేయడం ధర్మం కాదనేది తన నమ్మకమని జగన్ ఉద్ఘాటించారు. ఐదేళ్ల మన పాలనలో చరిత్రలో ఎప్పుడూ జరగని మార్పులు చేశామని గుర్తు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ లా భావించి అమలు చేశామన్నారు. ఆరు నెలల గడవకముందే చంద్రబాబు చెప్పిన మాటలు మోసాలై కంటికి కనిపిస్తున్నాయని జగన్ దుయ్యబట్టారు. "ఆరోజు నేను ఎన్నికల్లో చెప్పాను. చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే అని. చంద్రబాబును నమ్మడం అంటే పులినోట్లో తలపెట్టడమే అని.. ఇవాళ ఆరు నెలల తిరక్క ముందే అదే కనిపిస్తోంది. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒకటే మాట వినిపిస్తోంది. జగన్ పలావు పెట్టాడు. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు. పలావు, బిర్యానీ రెండూ పోయాయి. ఏమీ లేకుండా చంద్రబాబు రోడ్డు మీద నిలబెట్టాడు అన్న చర్చ నడుస్తోంది" అంటూ జగన్ కామెంట్స్ చేశారు. చంద్రబాబును ఎవరైనా ప్రశ్నిస్తే.. ఆ ప్రశ్నించే స్వరాన్ని అణగ దొక్కుతూ రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయని ఆరోపించా రు. లిక్కర్, శాండ్ మాఫియాతో పాటు ప్రతి నియోజక వర్గంలోనూ పేకాట క్లబ్బులు నడుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమబాట పట్టడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ బిల్లుల మీద ఈనెల 27న ఆందోళనకు పిలుపునిచ్చామని జగన్ చెప్పారు. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు కూడా విడుదల చేయటం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు త్రైమాసికాలు గడిచిపోయాయని.. అయినా డబ్బులు ఇవ్వటం లేదని ఆక్షేపించారు. "ప్రతిపక్షంలో కష్టాలు, కేసులు సహజం. మనకూ తప్పనిసరిగా టైమ్ వస్తుంది. ప్రజలకు తోడుగా, ప్రజల తరపున వారికి అండగా గొంతు విప్పాల్సిన తరుణమిది. అప్పుడే మనం నాయకులుగా ఎదుగుతాం. నాయకులుగా ఎదగడానికి ఇదొక అవకాశం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయి. కేసులు ఉంటాయి. జైల్లో కూడా పెడతారు. నేను మీ అందరికీ చెబుతున్నాను. కష్టాలు ఎల్లకాలం ఉండవు. కష్టం తర్వాత సుఖం ఉంటుంది. ఏ కష్టం ఎవరికి వచ్చినా నా వైపు చూడండి. నన్ను 16 నెలలు పెట్టారు. ప్రతిపక్షం ఉండదు. అడిగే వాడు ఉండడని నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. మరలా మన టైం వస్తుంది. జమిలి వస్తుందంటున్నారు.

ఒక్కోసారి మంచి మాట్లాడినా వక్రీకరిస్తారు

గతంలో తాను వ్యవసాయం దండగ అన్నట్లు ప్రచారం

కేబినేట్‌లో మంత్రులతో చంద్రబాబు చిట్‌చాట్

అమరావతి,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): ఏపీ కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ఢిల్లీ పరిణామాలు, తాజా అంశాలపై చర్చ జరిగింది. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై మంత్రులతో సీఎం మాట్లాడు తూ.. సున్నితమైన అంశాలపై ఒక్కోసారి మంచి ఉద్దేశంతో మాట్లాడినా, వాటిని వక్రీకరించే వారుంటారని చంద్రబాబు తెలిపారు. ఇదే సమయంలో గతంలో వ్యవసాయం దండగ అని తాను అనని మాటను అన్నట్లు తప్పుడు ప్రచారం చేసిన విషయా న్ని సీఎం గుర్తుచేసుకున్నారు. ఇవాళ అంబేద్కర్ విషయమై ఢిల్లీలో జరుగుతున్న వ్యవహారం ఈ తరహాలోనే ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్‌కు తగిన గౌరవం లభించలేదని, అంబేద్కర్ ఎన్నికల్లో ఓడిపోయింది కాంగ్రెస్ హయాంలోనే అనే విషయాన్ని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. వీపీ సింగ్ హయాంలో పార్లమెంట్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని, అంబేద్కర్‌కు ఎవరి ద్వారా గుర్తింపు వచ్చిందనే తదితర అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపోతే పార్లమెంటులో జరిగిన పరిణామాలు ఫోన్‌లో మంత్రి లోకేష్‌కు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు. సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు కొనసాగించాలని నిర్ణయించారు. శాఖల్లో దస్త్రాలు పేరుకు పోతుండటం, మంత్రులు సక్రమంగా సాంకేతికత వినియగించక పోవటంపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. మంత్రుల పనితీరును తాను ప్రత్యేకంగా మానిటర్ చేస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. మంత్రి వద్దకు ఏదైనా దస్త్రం వచ్చి ఎంత సేపు పెండింగ్‌లో ఉంటోందో ప్రతీదీ తనకు తెలుసని ఈ సందర్భంగా చెప్పారు. ఇంచార్జ్ మంత్రులు ఇంకా కొందరు జిల్లా లకు వెళ్లకపోవటంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు పాలసీలు లోతుగా చదువుకోవాలని హితవుపలికారు. కొంతమంది అసలు అధ్యయనం చేయడంలేదన్నారు. స్థానిక సంస్థల చైర్మన్‌ల పదవీకాలం నాలుగు ఏళ్ల నుంచి రెండున్నర సంవత్సరాలకు తగ్గించాలని వచ్చిన ప్రతిపాదనను కేబినెట్ తిరస్కరించింది. వచ్చే ఏడాది మార్చి నాటికి 79 మున్సిపాలిటీలో సమయం అయిపోతుందని మంత్రి నారాయణ చెప్పారు.

రాహుల్ గాంధీపై చట్టపరంగా చర్యలు

బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు వెల్లడి

న్యూఢిల్లీ,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. రాహుల్ వ్యవహార శైలిపై స్పీకర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అంబేద్కర్ పేరిట కాంగ్రెస్ చేసిన నీచ రాజకీయాల నిరసిస్తూ ఎన్డీఏ ఎంపీలు శాంతియుతంగా, పార్లమెంట్‌లో నిరసన తెలిపారని గుర్తుచేశారు. గురువారం పార్లమెంట్ వేదికగా రఘునందన్‌రావు మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ఇక చేతిలో రాజ్యాంగం పట్టుకుని, పక్కన దౌర్జన్యం చేసే వాళ్లను పెట్టుకొని.. సీనియర్లను, మహిళలను కూడా గౌరవించకుండా రాహుల్ గాంధీ వ్యవహరించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, ఎంపీ సారంగి గాయాలకు కారణమైన రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంబేద్కర్‌కు వారసులమని చెప్పే ప్రయత్నం చేస్తుందన్నారు.రెండుసార్లు అంబేద్కర్‌ని ఓడించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్‌నీ ఓడించడమే కాకుండా, తమ కుటుంబానికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చుకుందని మండిపడ్డారు. ఈ దేశ రాజ్యాంగ నిర్మాతకు అంబేద్కర్‌కు మాత్రం ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు బీఆర్ అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను పంచ తీర్థ్గా బీజేపీ సర్కార్ అభివృద్ధి చేసిందని తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడికి తాను ప్రత్యక్ష సాక్షిని అని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్త ఉద్యమం

కాంగ్రెస్ నేతలు ఖర్గే, రాహుల్ ప్రకటన

న్యూఢిల్లీ,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవమానించారని, అందుకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పునరుద్ఘాటించారు. ఈ వ్యవహారంపై దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. దిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఖర్గే, రాహుల్ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.'అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశాం. అది జరగదని మాకు తెలుసు. అందుకే నిరసనలు చేపట్టాం. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు భాజపా ఇతర అంశాలను లేవనెత్తుతోంది. భాజపా ఎంపీలు మమ్మల్ని పార్లమెంటులోకి రానీయకుండా అడ్డుకున్నారు. నన్ను నెట్టారు. నేను బ్యాలెన్స్ తప్పి కింద పడ్డాను' అని ఖర్గే అన్నారు. భాజపా-ఆరెస్సెస్ ఆలోచన రాజ్యాంగానికి, అంబేద్కర్‌కు వ్యతిరేకమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు గాను అమిత్ షా క్షమాపణలు చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, అదానీ వ్యవహారంపైనా తమ డిమాండ్‌ను లేవనెత్తుతామన్నారు.

రాజ్యసభ ఛైర్మన్‌పై అభిశంసన తిరస్కరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ అభిశంసనకు ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును సభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. ధన్‌ఖడ్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని నిరాధార ఆరోపణలతో, ప్రచారం కోసమే నోటీసు ఇచ్చినట్లు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ తన నిర్ణయాన్ని రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు, సభకు తెలియజేశారు. ఈ నోటీసులకు వాస్తవ ప్రాతిపదికన లేదని, చట్టబద్ధమైన ఆందోళన కంటే ప్రచారం పొందడమే లక్ష్యంగా ఉందని డిప్యూటీ ఛైర్మన్ పేర్కొన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజ్యాంగ హోదా అయిన ఉపరాష్ట్రపతిని అప్రతిష్ట పాలు చేసే చర్యలుగా అభివర్ణించారు. తనపై నోటీసులు రావడం వల్ల అభిశంసన తీర్మానంపై నిర్ణయం తీసుకోకుండా ధన్‌ఖడ్ తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ఛైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 10న వివిధ అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో పార్లమెంటు ఉభయసభలు వాయిదాపడ్డాయి. ఆ తర్వాత విపక్ష పార్టీల ఎంపీలు రాజ్యసభ ఛైర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందజేశాయి. సభలో ఆయన ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్?జేడీ, సీపీఐ, సీపీఎం, జేఎమ్ఎమ్‌కు చెందిన దాదాపు 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. అయితే, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లు తీర్మానంపై సంతకాలు చేయలేదు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు తీర్మానంపై సంతకం చేయలేదని ఆ పార్టీ వెల్లడించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(బీ) ప్రకారం కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ) తీర్మానం ద్వారా ఉపరాష్ట్రపతిని ఆయన / ఆమెను పదవి నుంచి తొలగించవచ్చు. ఆ తీర్మానాన్ని ఆ సమయంలో సభలో ఉన్న సభ్యుల్లో మెజారిటీ ఆమోదించాలి. అయితే ఆ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కనీసం 50 మంది సభ్యులు ఉండాలి. 14 రోజుల ముందస్తు నోటీసును ఇవ్వాలి.

అఫ్ఘాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదాలు

రెండు ప్రమాదాల్లో 50మంది మృతి

కాబుల్,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): అఫ్గానిస్థాన్‌లోరెండు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ప్రమాదాల్లో 50 మంది ప్రాణాలు కోల్పోయారు. 70 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. ఆగ్నేయ రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ ఘటనలు జరిగాయి. బుధవారం సాయంత్రం కాబుల్- కాందహార్‌లను కలిపే హైవేపై ఓ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి. మరోవైపు.. అదే రహదారి దక్షిణ భాగంలో బస్సు, ట్రక్కు ఢీకొన్నాయి. ఈ రెండు ఘటనల్లో దాదాపు 50 మంది మృతి చెందారు. 76 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందినవారిలో మహిళలు, చిన్నారులు కూడా ఉండడం బాధాకరం. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఘాజ్నీ ప్రావిన్స్‌లోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఘాజ్నీ ప్రావిన్స్ గవర్నర్ ప్రతినిధి హఫీజ్ ఒమర్ తాజాగా వెల్లడించారు.

ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ

దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం

ముంబయి,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంత కాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు

80వేల దిగువకు చేరిన సెన్సెక్స్

ముంబయి,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ నష్టాల్లో స్థిరపడ్డాయి. తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర కీలక వడ్డీ రేట్లను తగ్గించిన అమెరికా ఫెడరల్ రిజర్వ్.. వచ్చే ఏడాది మాత్రం మార్కెట్ ఆశించిన స్థాయిలో రేట్ల కోత ఉండకపోవచ్చన్న సంకేతాలు ఇవ్వడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో రోజంతా సూచీలు నష్టాల్లో కదలాడాయి. సెన్సెక్స్ మళ్లీ 80వేల దిగువ స్థాయికి చేరగా.. మదుపర్ల సంపద రూ.3 లక్షల కోట్లు ఒక్క సెషన్‌లో ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఆ మేర క్షీణించి రూ.450 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,029.03 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగింది. ఓ దశలో 1200 పాయింట్ల మేర పతనమైన సూచీ..79,020.08 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 964.15 పాయింట్ల నష్టంతో 79,218.05 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 247.15 పాయింట్ల నష్టంతో 23,951 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠ స్థాయి అయిన 85.08 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ÷నాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2635 డాలర్ల స్థాయి వద్ద కొనసాగుతోంది. వచ్చే ఏడాది (2025) మూణ్ణాలుగు రేట్ల కోతలను మార్కెట్లు అంచనా వేయగా.. కేవలం రెండుసార్లు మాత్రమే కోత ఉండొచ్చంటూ ఫెడ్ సంకేతాలు ఇవ్వడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

అమెరికా వీసా దరఖాస్తుల్లో

నిరీక్షణకు తెర

నిబంధనలు సులభతరం చేసిన అమెరికా

న్యూఢిల్లీ,డిసెంబర్19 (ఋషి ప్రతినిధి): అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు అగ్రరాజ్యం మరో శుభవార్త చెప్పింది. వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం నెలల తరబడి నిరీక్షించే పరిస్థితిని తగ్గించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం షెడ్యూలింగ్, రీషెడ్యూలింగ్‌లో కొత్త నిబంధనలు తీసుకొస్తోంది. ఇకపై ఎలాంటి అదనపు ఫీజు లేకుండా ఒకసారి అపాయింట్‌మెంట్‌ను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించనుంది. జనవరి 1, 2025 అంటే నూతన సంవత్సరం నుంచి ఈ కొత్త రూల్స్‌ను అమలు చేయనున్నట్లు భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం వెల్లడించింది. 'ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌లు కల్పించాలి. వెయిటింగ్ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో నిబంధనల్లో కొన్ని మార్పులు చేస్తున్నాం. జనవరి 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు మీకు నచ్చిన లొకేషన్‌లో ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌కు తొలి షెడ్యూల్‌చేసుకోవచ్చు. ఒకవేళ ఏ కారణం చేతనైనా మీరు రీషెడ్యూల్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తే.. ఎలాంటి అదనపు రుసుము లేకుండా ఒకసారి షెడ్యూల్‌ను మార్చుకోవచ్చు. ఆ తర్వాత ఒకవేళ మీరు అపాయింట్‌మెంట్‌ను మిస్ అయినా.. లేదా రెండోసారి రీషెడ్యూల్ చేసుకోవాలనుకున్నా.. కొత్త అపాయింట్‌మెంట్ కింద బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. దానికి మీరు మళ్లీ అప్లికేషన్ రుసుము చెల్లించాలి' అని ఎంబసీ ఓ ప్రకటనలో వెల్లడించింది. అపాయింట్‌మెంట్ పక్రియను సులభతరం, వేగవంతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు దౌత్యకార్యాలయం తెలిపింది. దరఖాస్తుదారులు షెడ్యూల్ చేసుకున్న సమయంలో ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని సూచించింది. గత కొంతకాలంగా భారతీయులు అమెరికా వీసా అపాయింట్‌మెంట్ల కోసం నెలల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే.

అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా

బ్లూ దుస్తులతో కాంగ్రెస్ నాయకుల నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. అంబేద్కర్‌తో లింకు ఉన్న బ్లూ రంగు దుస్తుల్లో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్‌కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు.. బ్లూ రంగు దుస్తులను వేసుకున్నారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించినట్లు ఇండియా కూటమి ఎంపీలు ఆరోపించారు. అంబేద్కర్ ఫోటోలతో ఎంపీలు.. అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ ప్రధాన ఎంట్రీ గేటు వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ పేరును పదేపదే ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయినట్లు రెండు రోజుల క్రితం రాజ్యసభ ప్రసంగంలో అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి నేతలు ఆందోళన చేపట్టారు.

బీజేపీ ఎంపీలు తోయడం వల్లే కిందపడిపోయా: మల్లిఖార్జున్‌ఖర్గే

పార్లమెంట్ ఆవరణలో గురువారం బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగింది. ఆ ఘటనలో బీజేపీ ఎంపీలు గాయపడ్డ విషయం తెలిసిందే. అయితే బీజేపీ ఎంపీలు నెట్టివేయడం వల్ల.. తాను కూడా కింద కూలినట్లు కాంగ్రెస్ ఎంపీ, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లిఖార్జున్ ఖర్గే ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆయన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. బీజేపీ ఎంపీలు మకర ద్వారం వద్ద తనపై భౌతిక దాడి చేసినట్లు ఆరోపించారు. ఆ సమయంలో తన మోకాళ్లకు గాయమైనట్లు పేర్కొన్నారు. ఆ ఘటన పట్ల దర్యాప్తు చేపట్టాలని ఆయన స్పీకర్‌ను కోరారు.



సహజీవనం తప్పు: నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హులని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌ను వ్యతిరేకిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టుకు చెందిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

చెట్లను కాపాడటానికే చట్టాలు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (ఋషి ప్రతినిధి): చట్టాలు ఉన్నది చెట్లను కాపాడటానికే కానీ, వాటిని నరికివేయడానికి కాదని సుప్రీంకోర్టు బుధవారం చెప్పింది. అనధికారిక చెట్ల నరికివేత, ఢిల్లీ చెట్ల పరిరక్షణ చట్టం, ఇతర చట్టాల అమలుకు సంబంధించిన అంశాలపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. పర్యావరణవేత్త ఎంసీ మెహతా 1985లో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) నేపథ్యంలో ఈ విచారణ జరిగింది. చెట్ల సంఖ్యను లెక్కగట్టి, వాటిని పరిరక్షించేందుకు చేపట్టవలసిన చర్యలపై దృష్టి సారిస్తామని ధర్మాసనం తెలిపింది. విచక్షణ లేకుండా చెట్ల నరికివేతకు అనుమతులు ఇవ్వకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తామని చెప్పింది.

జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూత

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతోపాటు కుటుంబ విలువలను బలగం సినిమాలో కండ్లకు కట్టినట్టు చూపించిన ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలానికి చెందిన మొగిలయ్య (67).. బలగం సినిమాతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ సినిమా క్లైమాక్స్‌లో మొగిలయ్య పాడిన పాట ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నది. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు ఆయనను వరంగల్‌లోని సంరక్ష హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విశమించడంతో నేడు చివరిశ్వాస విడిచారు.

సీఎం రేవంత్ సంతాపం

బలగం సినిమాలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, కుటుంబ విలువలను కండ్లకు కట్టినట్టు చూపించిన ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాల జానపద కళారూపం 'శారద కథల'కు బహుళ ప్రాచుర్యం కల్పించి, ఆ కళకే గొప్ప బలగంగా నిలిచిన మొగిలయ్య మరణం బడుగుల సంగీత సాహిత్య రంగానికి తీరని లోటని సీఎం పేర్కొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య శారద తంబుర మీటుతూ, పక్కనే బుర్ర (డక్కీ) వాయిస్తూ ఆయన సతీమణి కొమురమ్మ పలు చోట్ల ఇచ్చిన అనేక ప్రదర్శనలు వెలకట్టలేనివన్నారు. తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన "బలగం" సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య పాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

థియేటర్లలోనే ఇండియన్-3

కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాంచైజీ ప్రాజెక్ట్ భారతీయుడు. శంకర్ దర్శకత్వంలో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ ప్రాంచైజీలో ఇప్పటికే ఇండియన్ కూడా వచ్చిందని తెలిసిందే. ఈ ఏడాది జులై 12న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయింది. వాయిదాల మీద వాయిదాలు పడి విడుదలైన సీక్వెల్ నిర్మాతలకు నష్టాలనే మిగిల్చడంతో ఇక మూడో పార్ట్ ఇండియన్ 3ని థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో విడుదల కానుందంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇండియన్ 2 అలాంటి నెగెటివ్ రివ్యూస్ వస్తాయని అస్సలు ఊహించలేదు. సరేనంటూ ముందుకెళ్లాను. నేను నా వర్క్‌ను నమ్ముతా. అదేంటో గేమ్ ఛేంజర్, ఇండియన్ 3 సినిమాలే చెబుతాయి. ఈ రెండు సినిమాలు తప్పకుండా థియేటర్లలో ఎంజాయ్ చేసే విధంగా ఉంటాయని ధీమా వ్యక్తం చేశాడు. అంతేకాదు ఇండియన్ 3 థియేటర్లలో విడుదల కానుందని క్లారిటీ ఇచ్చేశాడు. దీంతో కమల్ హాసన్ అభిమానులు ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు. తాజా టాక్ ప్రకారం గేమ్ ఛేంజర్ విడుదలైన తర్వాత ఇండియన్ 3 ప్రమోషన్స్ కూడా షురూ చేయబోతుందట శంకర్ టీం. అంతేకాదు ట్రైలర్ కూడా త్వరలోనే థియేటర్లలో సందడి చేయబోతుందని ఇన్‌సైడ్ టాక్.

బేబీజాన్ ప్రమోషన్..

మంగళసూత్రంతో కీర్తిసురేష్

బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్. నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది కీర్తిసురేశ్. డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది బేబీజాన్ టీం. కాగా కీర్తిసురేశ్ ఇటీవలే ఆంథోని తటిల్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. వెడ్డింగ్ తర్వాత కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ కాకుండా పక్కా ప్రొఫెషనల్‌గా కనిపిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. రెడ్ డ్రెస్‌లో టీంతో కలిసి కనిపించగా.. మెడలో మంగళసూత్రం స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

కీర్తిసురేష్ దంపతులతో విజయ్ దళపతి

నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి కీర్తిసురేశ్ -ఇటీవలే ఆంథోని తటిల్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే.ఆంథోని తటిల్ హిందూ సంప్రదాయ పద్ధతిలో కీర్తిసురేశ్ మెడలో మూడు ముళ్లు వేశాడు. ఆ తర్వాత క్రిస్టియన్ సంప్రదాయంలో కూడా పెళ్లి చేసుకున్నారు. కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన కీర్తిసురేశ్ దంపతులకు ఇండస్ట్రీ ప్రముఖులు, స్నేహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. తాజాగా స్టార్ హీరో నవ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఫొటోలతోపాటు వెడ్డింగ్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతోంది.

ట్రిపుర్‌ఆర్ డాక్యుమెంటరీకి అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్ఆర్ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్– బిహైండ్ అండ్ బియాండ్'అంటూ రాబోతున్న ఈ డాక్యుమెంటరీ డిసెంబర్ 20న నేరుగా ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదల కానుంది. అయితే ఇప్పటికే ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేయగా.. మంచి వ్యూస్ దక్కించుకుంది. అయితే రేపు ఈ డాక్యుమెంటరీ విడుదల కానుండగా.. బుక్ మై షోలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. వీటి టికెట్ ధరలు చూసుకుంటే.. రూ.200 నుంచి రూ.300 వరకూ ఉన్నాయి. మరోవైపు ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.

క్రిష్‌తోపాటే బయటకు వచ్చా

: సాయిమాధవ్ బుర్రా

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హరిహరవీరమల్లు. ఈ సినిమాకు మొదట టాలెంటెడ్ డైరెక్టర్ క్రిష్ దర్శకత్వం వహించాడని తెలిసిందే. కాగా ఈ చిత్రానికి పాపులర్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగ్ రైటర్‌గా ఫైనల్ చేశారు మేకర్స్. అయితే పలు కారణాల వల్ల అనూహ్యంగా క్రిష్ ఈ ప్రాజెక్టు నుంచి బయటకు రాగా.. ఏఎం జ్యోతికృష్ణ డైరెక్టర్‌గా మారాడు. ఈ నేపథ్యంలో క్రిష్‌తోపాటే తాను కూడా ప్రాజెక్ట్ నుంచి బయటకు వచ్చానన్నారు పాపులర్ డైలాగ్ రైటర్ సాయి మాధవ్ బుర్రా. ఓ ఇంటర్వ్యూలో సాయి మాధవ్ బుర్రా మాట్లాడుతూ.. హరిహరవీరమల్లులో క్రిష్ ఉన్నంతవరకు నేను కూడా ఉన్నా. సినిమా నుంచి క్రిష్ బయటకు వచ్చిన తర్వాత ఆయనతోపాటు నేను కూడా వచ్చేశానన్నారు. హరిహరవీరమల్లు చాలా గొప్ప సబ్జెక్ట్ అని.. సినిమా ఎప్పుడెప్పుడు వస్తదా.. అని ఎదురుచూస్తున్నానన్నారు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా రానుంది. పార్ట్ 1ను మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.

ఆకట్టుకుంటున్న వెంకీ సాంగ్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన మీను సాంగ్ ప్రోమో నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, ప్రణవి ఆచార్య పాడారు. మీనాక్షి చౌదరి వెంకీను ఫాలో అవుతూ సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. వెంకీ నుంచి అభిమానులు కోరుకునే ఎలిమెంట్స్‌తో సాగుతున్న ఈ సాంగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుపబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే సాంగ్ లాంచ్ చేయగా.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ దూసుకెళ్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

అలాంటి అబ్బాయి కావాలి : రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉంది. 'పుష్ప-2' విజయోత్సాహంలో ఉన్న ఈ భామ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. తన లైఫ్‌లోకి రాబోయే భాగస్వామి ఎలా ఉండాలో వివరించింది. జీవితంలోని ప్రతీ మలుపులో అతను తోడుండాలని, కష్టసమయంలో అండగా నిలబడాలని, అన్నివేళల్లో భద్రతనివ్వాలని చెప్పింది. రష్మిక మందన్న మాట్లాడుతూ 'స్త్రీ పురుష సంబంధాల్లో పరస్పర గౌరవం, నమ్మకం చాలా ముఖ్యమైన అంశాలు. ఒకరిపట్ల ఒకరికి గౌరవం ఉంటే జీవితాంతం కలిసి ఉండొచ్చు. కోపతాపాలకు దూరంగా అర్థం చేసుకునే సహృదయత కలిగి ఉండాలి. అలాంటి అబ్బాయే కావాలనుకుంటున్నా' అని చెప్పింది. జీవితానికి తప్పకుండా ఓ తోడు అవసరమని, మన కష్టాలను పంచుకునే వారు లేని జీవితాన్ని ఊహించలేమని రష్మిక మందన్న అభిప్రాయపడింది. ప్రస్తుతం ఆమె 'ది గర్ల్‌ఫ్రెండ్' 'రెయిన్‌బో' 'సికందర్' 'ఛావా' 'కుబేర' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

భారత్‌కు కలిసిరాని 2024

గతేడాది వన్డే ప్రపంచకప్ లో భారత్ డామినేషన్ ఎలా ఉందో చూశాం. సొంతగడ్డపై జరిగిన ఈ మెగాటోర్నీలో లీగ్ దశ, సెమీస్ తో సహా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్ కు చేరిపోయింది. ఫైనల్లో ఓడిపోయింది, అది వేరే సంగతి అనుకోండి. అయితే ఈ ఏడాది మాత్రం వన్డేల్లో భారత్ కు అస్సలు కలిసి రాలేదు. 1979 తర్వాత ఒక్క వన్డే మ్యాచ్ కూడా గెలవకుండా సంవత్సరాన్ని ముగించడం భారత్ కు ఇది తొలిసారి కావడం విశేషం. 1979 కంటే ముందు 1974, 76లలో కూడా ఒక్క సింగిల్ మ్యాచ్ గెలవకుండా ఉంది. కానీ 79 తర్వాత దాదాపు 45 సంవత్సరాల తర్వాత ఇలా జరగడం భారత అభిమానులకు నిరాశకు గురి చేసింది. నిజానికి ఈ ఏడాది భారత్ అసలు వన్డేలు ఎక్కువగా ఆడలేదు. కేవలం ఒక్క జట్టుతో అది మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ మాత్రమే ఆడింది. ఈ ఏడాది సెకండ్ హాఫ్ లో లంక పర్యటనకు వెళ్లిన భారత్ అక్కడ మూడేసి టీ20ల, వన్డేల సిరీస్ ను ఆడింది. అయితే టీ20 సిరీస్ ని కంఫర్టబుల్ గా గెలుచుకున్న భారత్ , వన్డేలలో మాత్రం తేలిపోయింది. కోచ్ గా గౌతం గంభీర్ కిదే తొలి వన్డే సిరిస్ అసైన్మెంట్. కొలంబోలో జరిగిన మ్యాచ్ ను భారత్ టై చేసుకుంది. ఒక దశలో 14 బంతుల్లో 1 పరుగు చేస్తే గెలుస్తుందనే స్థితిలో ఆలౌట్ అయ్యింది. దీంతో మ్యాచ్ టై అయిపోయింది. ఆ తర్వాత రెండు వన్డేల్లోనూ భారత్ తేలిపోయింది. కోచ్ సనత్ జయసూర్య సారథ్యంలో సొంతగడ్డ అనుకూలతను బాగా వంటబట్టించుకున్న లంక.. భారత్ ను మట్టికరిపించి సిరీస్ ను కైవసం చేసుకుంది. రెండో వన్డేలో 32 పరుగులతో ఓడిన టీమిండియా.. మూడో వన్డేలోనైతే 110 పరుగులతో ఘోరంగా ఓడిపోయింది. దీంతో 1997 తర్వాత లంక చేతిలో వన్డే సిరీస్ కోల్పోయిన బ్యాడ్ నేమ్ మూటగట్టుకుంది. సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోకుండా రికార్డు మెయింటేన్ చేసిన భారత్ జోరుకు ఈ ఏడాదే కళ్లెం పడింది. అండర్ డాగ్స్ గా బరిలోకి దిగిన కివీస్.. మూడు మ్యాచ్ ల టెస్టు సిరీస్ ను 3-0తో కైవసం చేసుకుంది. దాదాపు 12 సంవత్సరాల తర్వాత సొంతగడ్డపై భారత్.. టెస్టు సిరీస్ ఓడిపోయింది. ఇది కూడా భారత అభిమానులను కలిచి వేసింది. అయితే టీ20లో మాత్రం అద్భుతాలు చేసింది. 2007 తర్వాత టీ20 ప్రపంచకప్ను భారత్ సాధించింది. దాదాపు 17 సంవత్సరాల తర్వాత కప్పును సాధించి, ఈ కప్పును గెలుపొందిన రెండో జట్టుగా వెస్టిండీస్, ఇంగ్లాండ్ సరసన చేరింది.

ఆసీస్ మీడియాపై కోహ్లీ గుస్సా

ఆస్ట్రేలియన్ మీడియాతో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గొడవ పడ్డాడు. మెల్ బర్న్ ఎయిర్‌పోర్టులో ఈ ఘటన చోటు చేసుకుంది. ఒక్కసారిగా విలేకరులపై కోపానికి వచ్చిన కోహ్లీ.. తర్వాత జరిగింది తెలుసుకుని కూలయ్యాడు. నిజానికి బ్రిస్బేన్‌లో మూడో టెస్టు జరిగిన తర్వాత టీమిండియా నాలుగో టెస్టు వేదికైన మెల్ బోర్న్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్‌ను అప్పటికే ఆసీస్ మీడియా ఇంటర్వ్యూ చేస్తోంది. ఎప్పుడైతే కోహ్లీ తన కుటుంబంతో ఎయిర్‌పోర్టులోకి వచ్చాడో ఆసీస్ మీడియా ఫోకస్ అంతా కోహ్లీ ఫ్యామిలీపైకి షిఫ్టయ్యింది. ఇది గమనించిన కోహ్లీ.. మీడియా పర్సన్ వద్దకొచ్చి మాటల యుద్ధానికి దిగాడు. స్టార్ క్రికెటర్ అయిన కారణంగా ఇప్పటికే భారత్‌తో సహా కొన్ని దేశాల్లో కోహ్లీ ప్రైవసీ అన్నది లేకుండా పోతోంది. చాలాచోట్ల తను ఎంటరైన వెంటనే కెమేరాలను క్లిక్ మనిపిస్తూ గుమిగూడటం సహజంగా మారింది. దీంతో తన కుటుంబ సభ్యులు ముఖ్యంగా తన పిల్లలైన వామిక, అకాయ్‌లకు ప్రైవసీ కల్పించాలనే ఉద్దేశంతో వాళ్ల ఫొటోలు బయటకు రాకుండా కోహ్లీ జాగ్రత్తలు తీసుకుంటున్నాడు.

భారత్-పాక్ మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికలపైనే

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణపై ఐసీసీ కీలక ప్రకటన

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణకు సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కీలక ప్రకటన చేసింది. అప్‌కమింగ్(2024-2027) ఐసీసీ టోర్నీల్లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికగానే జరుగుతాయని పేర్కొంది. పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి నుంచి ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీతోనే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. భారత్ వేదికగా జరిగే మహిళల వన్డే ప్రపంచకప్ 2025, పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని పేర్కొంది. హైబ్రిడ్ మోడల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించినందుకు ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2028 ఆతిథ్య హక్కులను రివార్డ్‌గా ఇచ్చినట్లు తెలిపింది. 2029-2031 మధ్య జరిగే ఐసీసీ మహిళల టోర్నీని ఆస్ట్రేలియా నిర్వహిస్తదని పేర్కొంది . పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్‌ను అతి త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. 2017లో చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగ్గా.. ఫైనల్లో భారత్‌ను ఓడించి పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్‌తో పాటు మొత్తం 8 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించిన తటస్థ వేదిక ఏంటో ఐసీసీ వెల్లడించలేదు.దుబాయ్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ షెడ్యూల్‌ను ఇప్పటికే ప్రకటించాల్సి ఉంది. కానీ భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా ఐసీసీ వాయిదా వేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించలేమని, తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని బీసీసీఐ.. ఐసీసీని కోరింది.తమ ఆటగాళ్ల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించేందుకు మొదట్లో పీసీబీ అంగీకరించలేదు. తమకు తీవ్ర నష్టం జరుగుతోందని వాదించింది. కానీ ఐసీసీ గట్టిగా వాదించడంతో తమకు నష్ట పరిహారంతో పాటు భారత్ వేదికగా జరిగే టోర్నీల్లో తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌కు భారత్ అంగీకరించలేదు. కానీ సుదీర్ఘ చర్చలు, సమావేశాల అనంతరం ఐసీసీ తుది నిర్ణయం తీసుకుంది.

అశ్విన్‌కు ఘన స్వాగతం

భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ చెన్నైకి చేరుకున్నాడు. అతనికి ఫ్యాన్స్, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. బుధవారం రోజు అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో అశ్విన్ స్వదేశానికి వచ్చాడు. చెన్నైలోని అతని ఇంటి వద్ద అభిమానులు కోలాహలం కనిపించింది. అతను కారు దిగగానే కూతురు వెళ్లి తీసుకొచ్చింది. ఈ క్రమంలో బ్యాండ్ మోగిస్తూ అభిమానులు స్వాగతం పలికారు. ఇంటికి చేరుకున్న అశ్విన్ ను తండ్రి అప్యాయంగా కౌగిలించుకున్నాడు. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో అశ్విన్ అప్యాయంగా మాట్లాడాడు. అతనిపై పూల వర్షం కురిపించారు. ఐపిఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)తో తాను సత్తా ఉన్నంత కాలం కొనసాగించాలని యోచిస్తున్నట్లు చెప్పాడు. చాలా మందికి ఇది ఎమోషనల్‌గా ఉంటుందని పేర్కొన్నాడు. తనకు మాత్రం ఇది గొప్ప రిలీఫ్ అని అన్నాడు. సంతృప్తిని కలిగించిందని చెప్పుకొచ్చాడు. " నేను సీఎస్కే కోసం ఆడబోతున్నాను. నేను ఆడగలిగినంత కాలం ఆడాలని నిర్ణయించుకున్నాను" అని వివరించాడు. 2025 ఐపీఎల్ మెగా వేలంలో అశ్విన్ ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.9.25 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. ఎంఎస్ ధోని, రవీంద్ర జడేజా, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ వంటి వారితో కలిసి అశ్విన్ ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్లు గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అశ్విన్ అంతర్జాతీయ కెరీర్ 2011లో వెస్టిండీస్‌తో ప్రారంభమైంది.అశ్విన్ 106 టెస్టుల్లో 24 సగటుతోపాటు 2.83 ఎకానమీ రేట్‌తో 537 వికెట్లు పడగొట్టాడు. భారత తరఫున అత్యధిక వికెట్లు తీసిన వారిలో ఒక బౌలర్ గా అశ్విన్ ఉన్నాడు. అశ్విన్ టెస్టుల్లో 3503 పరుగులు కూడా చేశాడు. ఇందులో 6 సెంచరీలు, 14 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐసీసీ టెస్ట్ నంబర్ 1 బౌలర్ ర్యాంకింగ్‌ను అనేకసార్లు సాధించాడు. 2010 జూన్ 5 శ్రీలంకతో వన్డే మ్యాచ్ లో అరంగేట్రం చేశాడు. 116 వన్డే మ్యాచ్ లో 156 వికెట్లు తీయగా.. 707 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ ఉంది.

టీమిండియా బ్యాక్ బోన్ అశ్విన్

అశ్విన్ అంకితభావంగల క్రికెటర్.. సుదీర్ఘ సీజన్‌లో అశ్విన్ స్వదేశంలో అద్భుత ఫామ్

టీమిండియా దశాబ్దాల పాటు క్రికెట్ ను శాసించిందంటే దానికి ప్రధాన కారణం స్పిన్ బౌలింగ్. బిషన్ సింగ్ బేడీ, దిలీప్ జోషీ, శివరామకృష్ణన్, అనిల్ కుంబ్లే, హర్భజన్ వంటి దిగ్గజ భారత స్పిన్నర్ల వారసత్వాన్ని కొనసాగించే బాధ్యత రవిచంద్రన్ అశ్విన్ పై పడింది. భారత జట్టు వెన్నుముకగా నిలిచి ఎన్నో చిరస్మరణీయ విజయాల్లో అశ్విన్ కీలక పాత్ర పోషించాడు. అశ్విన్ 106 టెస్టులు, 116 వన్డేలు, 65 టీ20లు ఆడారు. టెస్టుల్లో 537, వన్డేల్లో 156, టీ20లో 72 వికెట్లు తీశారు. అశ్విన్ 2010లో శ్రీలంకపై వన్డేల్లో, 2011లో వెస్టిండీస్ తో టెస్టుల్లో అరంగ్రేటం చేశారు. ఆడిలైడ్ లో అశ్విన్ తన చివరి టెస్టు మ్యాచ్ ఆడారు. టెస్టుల్లో 6 సెంచరీలు,14 హాఫ్ సెంచరీలతో 3503 పరుగులు చేశారు. ఆల్ రౌండర్ గా జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతీసారి అశ్విన్ జట్టు కోసం వంద శాతం కష్టపడేవాడు. 2021లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా... ఆస్ట్రేలియాతో భారత్ తలపడింది. ఆ మ్యాచులో అయిదురోజు టీమిండియా గెలవాలంటో 407 పరుగులు చేయాలి. అది చాలా కష్టం. డ్రా చేయాలన్నా టీమిండియాకు తలకు మించిన భారమే. అయితే టీమిండియా అద్భుతంగా పోరాడింది. ఆసీస్ జట్టు విజయానికి అడ్డుకట్ట వేసింది. ఈ మ్యాచ్ ఓడిపోవడం ఖాయమని అంతా అనుకున్న వేళ.. విపరీతమైన వెన్ను నొప్పిలోనూ అశ్విన్ అద్భుత పోరాటంతో భారత జట్టును ఓడిపోకుండా కాపాడాడు. అశ్విన్ విపరీతమైన నొప్పితో పడుకున్నాడని.. ఉదయం లేచి కనీసం నిటారుగా కూడా నిలపడలేకపోయాడని.. అలాంటిది ఆట అంత అద్భుతంగా ఎలా ఆడగలిగాడో తనకు అర్థం కాలేదని అశ్విన్ భార్య చెప్పడం.. అశ్విన్ కు క్రికెట్ అంటే ఎంత ఇష్టమో చెప్తుంది. కనీసం కిందకు వంగి షూ లేసులు కూడా కట్టుకోలేకపోయిన అశ్విన్ అ మ్యాచులో సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్ ను డ్రా చేశాడు. ఇలాంటి ఎన్నో ఇన్నింగ్సులను అశ్విన్ ఆడాడు. జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతీసారి వంద శాతం ప్రదర్శన ఇచ్చాడు. ఎన్నో రికార్డులను పాదాక్రాంతం చేశాడు. తాను ఎందుకు ప్రత్యేకమైన ఆటగాడినో ప్రతీసారి చాటి చెప్పాడు. ఒక మ్యాచులో విఫలమై తనపై తీవ్ర విమర్శలు వచ్చినా... తర్వాతి మ్యాచులో బంతితోనే దానికి సమాధానం చెప్పే వాడు. అందుకే అశ్విన్.. ఓ క్రికెట్ లెజెండ్.అశ్విన్ తన కెరీర్ లో 268 మంది లెఫ్ట్ హ్యాండర్లను అవుట్ చేశాడు. లెఫ్టాండర్లు క్రీజులో ఉంటే అశ్విన్ ఇక ఆగడు. బంతిని గింగరాలు తిప్పుతూ.. వికెట్లను గిరాటేస్తూ పెవిలియన్ కు పంపుతాడు. 2011/12లో వెస్టిండీస్‌తో జరిగిన అరంగేట్ర సిరీస్‌లో 22 వికెట్లు తీయడం ద్వారా అశ్విన్ తన కెరీర్‌లో అద్భుతంగా ఆరంభించాడు. 2015 నుంచి 2021 సీజన్ మధ్య, అతను ఆసియాలో 20.88, ఇంగ్లాండ్‌లో 27.00, ఆస్ట్రేలియాలో 27.50, వెస్టిండీస్‌లో 23.17 సగటుతో వికెట్లను తీశాడు. ఆ సమయంలో మరే బౌలర్ ఈ సగటుతో వికెట్లను తీయలేదు. 2016/17 సుదీర్ఘ సీజన్‌లో అశ్విన్ స్వదేశంలో అద్భుత ఫామ్ తో చెలరేగిపోయాడు. కేవలం నాలుగు సిరీసుల్లో 13 టెస్టు మ్యాచులు ఆడి 82 వికెట్లు సాధించాడు - టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ 13 టెస్టుల్లో 4430 డెలివరీలు వేశాడు. అశ్విన్ టీమిండియాకు ఎంత కీలకమైన ఆటగాడో చెప్పేందుకు ఇంతకంటే ఎక్కువ గణాంకాలు అవసరం లేదు.

పృథ్వీషా హార్డ్‌వర్క్‌పైనే పునరాగమనం: ఎంసీఏ

ఫిట్‌నెస్ లేకపోవడంతోనే పృథ్వీ షాను విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక చేయలేదని ముంబై క్రికెట్ అసోసియేషన్(ఎంసీఏ) అధికారి ఒకరు స్పష్టం చేశారు. పృథ్వీ షా ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాలని సూచించారు. విజయ్ హజారే ట్రోఫీ కోసం ఎంపిక చేసిన ముంబై జట్టులో పృథ్వీ షాకు చోటు దక్కని విషయం తెలిసిందే. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబైకి ప్రాతినిథ్యం వహించిన పృథ్వీ షా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి తారా జువ్వలా దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. గాయాలు, చెడు స్నేహం, క్రమశిక్షణరాహిత్యం అతని కెరీర్‌ను దెబ్బతీసాయి. చివరకు ఐపీఎల్‌లో కూడా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. రంజీ ట్రోఫీ మధ్యలోనే క్రమశిక్షణా రాహిత్యంతో ముంబై జట్టులో చోటు కోల్పోయాడు. ఇది అతనిపై తీవ్ర ప్రభావం చూపించింది.

6 ఏళ్ల పాటు అంటిపెట్టుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 2025 మెగా వేలంలో వదిలేయగా.. ఒక్క ఫ్రాంచైజీ కూడా పృథ్వీ షాను తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు. రూ. 75 లక్షల కనీస ధరకు కొనుగోలు చేయలేదు. ఫిట్‌నెస్, క్రమశిక్షణారాహిత్యంతో పక్కకుపెట్టేసాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో మళ్లీ ముంబై జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన పృథ్వీ షా మళ్లీ పూర్వవైభవం అందుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక చేసిన జట్టులోనే పృథ్వీ షా చోటు దక్కించుకోలేకపోయాడు. తనను ఎంపిక చేయకపోవడంపై పృథ్వీ షా తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. తాను ఇంకేం చేయాలని ఆవేదన వ్యక్తం చేశాడు.

గంభీర్ వల్లే అశ్విన్ రిటైర్మెంట్?

వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చి అశ్విన్‌కు చెక్

సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చ

టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆకస్మాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ అనంతరం అశ్విన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు.కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న అశ్విన్.. అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. సిరీస్ మధ్యలోనే అశ్విన్ ఇలా రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అంతేకాకుండా అనేక సందేహాలకు దారి తీసింది. అసలు ఇంత సడెన్‌గా అశ్విన్ రిటైర్మెంట్ తీసుకోవడానికి గల కారణాలు ఏంటని సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చ జరుగుతోంది. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టడంతోనే అశ్విన్ కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చి గంభీర్.. అశ్విన్‌కు చెక్ పెట్టాడని, మిగిలిన సీనియర్ ఆటగాళ్లు కూడా అశ్విన్ బాటలో నడిచే సమయం ఎంతో దూరంలో లేదని కొందరు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో అశ్విన్ తడబడగా.. గంభీర్ సడన్‌గా వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చాడు. అతను వచ్చిన అవకాశాలను అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్‌కు బ్యాటింగ్ సామర్థ్యం కూడా ఉండటంతో అశ్విన్ వెనకబడిపోయాడు. పెర్త్ టెస్ట్ వేదికగా అశ్విన్, జడేజాలను కాదని సుందర్‌కు అవకాశం ఇచ్చారు. తద్వారా అశ్విన్ స్థానాన్ని సుందర్ భర్తీ చేయగలడనే సంకేతాన్ని టీమిండియా మేనేజ్‌మెంట్ ఇచ్చింది. పింక్ బాల్ టెస్ట్‌లో అశ్విన్‌కు అవకాశం కల్పించినా.. స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. మూడో టెస్ట్‌లో అతని స్థానంలో వచ్చిన జడేజా అద్భుతంగా బ్యాటింగ్ చేసి టీమిండియాకు ఓటమి తప్పించాడు.

శ్రావణ్ కుమార్
బొమ్మకంటి
ఎడిటర్

శ్రావణ వాణి

కరెంటు దొంగలు !?

(పాత బస్తీ నుంచి సంభాల్ దాకా)

అది హైదరాబాద్‌లోని పాత బస్తీ ప్రాంతం.. విద్యుత్తు బిల్లులు చెల్లించాలని ఓ ఇంటికి వెళ్లాడో అధికారి. అలా అడిగిందే తడవు.. కౌన్ హై రే తూ? అంటూ కాళ్లతో గుండెలపై తన్ని, అసభ్య పదజాలంతో దూషించి, ఒంటిపై బట్టలు చింపి వెళ్లగొట్టారు. ఈ సంఘటన ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. బాహ్య ప్రపంచానికి తెలియని ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కానీ.. ఎవరూ స్పందించరు. ప్రభుత్వం ఆ వైపు కన్నెత్తి చూడదు. దశాబ్దాలుగా కరెంటు దోపిడీ జరుగుతున్నా విద్యుత్తు అధికారులు ఆవైపు చూడాలంటేనే భయపడతారు. వేరే ప్రాంతాల్లో ఒక్క నెల కరెంట్ బిల్లు కట్టకపోయినా మీటర్ కట్ చేసే కరెంటోళ్లు.. పాత బస్తీలో కాలు పెట్టాలంటే గజగజ వణికిపోతున్నారు.

తెలంగాణలోనే అత్యధికంగా పాతబస్తీతో పాటు మరో రెండు ప్రాంతాల్లో విద్యుత్తు బకాయిలు అధికంగా ఉన్నాయని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే ప్రకటించారు. పాతబస్తీలో 43 శాతం బకాయిలు ఉన్నట్లు లెక్కలతో సహా వివరించారు. ఈ బిల్లులు చెల్లించేలా అక్బరుద్దీన్ ఒవైసీ చొరవ చూపాలనీ వ్యాఖ్యానించారు. మరి.. ఆ బకాయిల వసూళ్లలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏవి? అంటే ఏం లేవు. తెలంగాణలోని ఆ ఒక్క ప్రాంతానికే బకాయిల వసూళ్లలో జాప్యం ఎందుకు? అన్న ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదు. ఇక.. ఇక్కడి నుంచి నేరుగా ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ ప్రాంతానికి వెళ్తే.. అక్కడ మరో లెక్క. ఒక్క మసీదు నుంచి ఏకంగా 200కు పైగా ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్ ఉన్నట్లు బయటపడింది. సంభాల్ మసీదులో సర్వే సందర్భంగా అధికారులకు విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. 50 ఏళ్ల తర్వాత రాధాకృష్ణ ఆలయాన్ని తిరిగి తెరిచే సందర్భంగా అధికారులు తనిఖీలు చేపట్టగా.. నాలుగు మసీదులు, ఒక మదర్సా కలిసి ఒక్క సంవత్సర కాలంలోనే రూ.1.3 కోట్ల విలువైన విద్యుత్తు చౌర్యానికి పాల్పడినట్లు ఆ జిల్లా యంత్రాంగం వెల్లడించింది.

ఆశ్చర్యకర విషయం ఏంటంటే.. సంభాల్ నగర పాలికకు ఏటా రూ.300 కోట్ల విలువైన విద్యుత్తు సరఫరా జరుగుతుండగా, 72 శాతం విద్యుత్తు నష్టపోతున్నట్లు అధికారిక రిపోర్టులో తేలింది. అంటే ఏ స్థాయిలో విద్యుత్తు చౌర్యం జరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతంలో సెప్టెంబర్ నుంచి మూడు నెలల కాలంలోనే కరెంటు దొంగతనంపై ఏకంగా 1,250 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఓ మసీదు పైభాగం నుంచి దాదాపు 200 ఇళ్లకు అక్రమ విద్యుత్తు కనెక్షన్‌ను ఇచ్చినట్లు తెలిసింది. ఇక.. ఒక మసీదులో 59 ఫ్యాన్లు, ఒక ఫ్రిడ్జ్, 30 లైట్లు ఉండగా, విద్యుత్తు మీటర్ ఆఫ్ చేసి ఉండటం గమనార్హం. అక్కడ విద్యుత్తు చౌర్యాన్ని చూసి ఇలా కూడా చోరీకి పాల్పడతారా? అని అధికారులే ఆశ్చర్యపోయారు. ఈ విద్యుత్తు చౌర్యంలో ఓ ఎంపీ కూడా ఉండటం విస్మయానికి గురిచేసింది. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన సంభాల్ ఎంపీ జియార్ రహ్మాన్ బార్క్ విద్యుత్తు చౌర్యానికి పాల్పడినట్లు తేలింది. ఆయన ఇంటికి 8-10 కిలోవాట్ల కెపాసిటీ విద్యుత్తు అవసరం కాగా, కేవలం 2 కిలోవాట్ల కెపాసిటీ ఉండటంపై కేసు నమోదైంది. ఆ ఎంపీ పేరు మీద ఉన్న మీటర్‌లో ఆర్నెల్ల నుంచి జీరో రీడింగ్ చూపిస్తోందట. అంతకుముందు ఆర్నెల్లు విద్యుత్తు వినియోగం 100 యూనిట్లకు మించి వాడకం జరగలేదట. ఆ ఇంట్లో పదుల కొద్దీ ఫ్యాన్లు, ఏసీలు, అనేక ఎలక్ట్రికల్ పరికరాలు ఉన్నా.. మీటర్ రీడింగ్ జీరో దాటకపోవడం షాక్‌కు గురిచేసింది. సంభాల్‌లో విద్యుత్తు చౌర్యం.. హైదరాబాద్ పాతబస్తీ విద్యుత్తు బకాయిలకు జిరాక్స్ కాపీ అనడంలో ఎలాంటి సంశయం లేదు. ఈ రెండు చోట్లా విద్యుత్తు చౌర్యం అంత బహిరంగంగా జరుగుతున్నా చర్యలు తీసుకున్నది లేదు. సంభాల్‌లో అధికారులు తనిఖీలు చేపట్టకపోతే కరెంటు దొంగల బాగోతం బయటపడేదే కాదు.

మరి.. అక్కడి వారికి అధికారులు భయపడుతున్నారా? ప్రభుత్వమే వణికిపోతోందా? సంభాల్‌లో విద్యుత్తు చౌర్యంపై చర్యలు మొదలయ్యాయి. మరి తెలంగాణలోని పాతబస్తీలో విద్యుత్తు బకాయిల వసూళ్ల సంగతిపై రాష్ట్ర ప్రభుత్వమే స్పందించాలి. ఇక్కడ ఒక నాయకుడిని గుర్తుకు తెచ్చుకోవాల్సిన సందర్భం ఇది. పాత బస్తీ పాలకులకు వణుకు పుట్టించిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గురించి మాట్లాడుకోవాలి. తాను తెలంగాణ వ్యతిరేకి. కానీ.. ఆయన అధికారంలో ఉన్నన్ని రోజులు పాతబస్తీని కంట్రోల్ చేసిన విధానం ఇప్పటి పాలకులకు ఒక పాఠం. ఆ పాఠాన్ని నేర్చుకొనైనా విద్యుత్తు బకాయిలను వసూలు చేయాల్సిన, తెలంగాణ విద్యుత్తు రంగాన్ని బతికించుకోవాల్సిన అవసరం ఉంది.

> కరెంటు దొంగలు ఎవరు? అన్న ప్రశ్నకు సమాధానం దొరికినట్టేగా.

అంబేద్కర్‌కు భారతరత్న ఆలస్యమెందుకైంది?

నెహ్రూ, ఇందిర తమకు తాము భారతరత్న ఇచ్చుకున్నారు. 1955లో నెహ్రూ తనకు భారతరత్న ప్రకటించుకుంటే.. 1971 లో ఇందిర తనకు ఆ అవార్డ్‌ను ప్రకటించుకుని తండ్రికి తగ్గ తనయ అనిపించుకున్నారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఎందుకు ఇవ్వలేదు? ఇప్పుడు బాబాసాహెబ్‌ను అమిత్ షా ఏమీ అనకుండానే.. ఏదో అన్నారని రాద్ధాంతం చేస్తున్న ఆ పార్టీ.. ఆనాడు ఆ మహనీయుడిని అవమానించింది అక్షరాలా నిజం. ఇంకా చెప్పాలంటే బీజేపీయే అంబేద్కర్‌కు గొప్ప నివాళి అర్పించింది. కాంగ్రెస్ అధికారంలో లేని సమయంలో (1991లో) కాంగ్రెసేతర ప్రభుత్వం అంబేద్కర్‌కు భారతరత్న అవార్డ్ ప్రకటించింది. అమిత్ షానే కాదు, యావత్తు దేశం అడుగుతోంది.. అంబేద్కరిస్టుంతా కలిసి అడుగుతున్నారు.

వీటికి కాంగ్రెస్ సమాధానం చెప్పాలి

1. నెహ్రూ.. అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ఎందుకు ప్రచారం చేసి, ఆయనను ఓడించి, పార్లమెంటులో అడుగుపెట్టనీయకుండా చేశాడు?
2. 40 ఏళ్లకుపైగా కాంగ్రెస్.. అంబేద్కర్‌కు భారతరత్నను ఎందుకు నిరాకరించింది?
3. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్‌ను సన్మానించకుండా కాంగ్రెస్‌ను ఎవరు అడ్డుకున్నారు?
4. అంబేద్కర్‌తో ముడిపడి ఉన్న పంచతీర్థాన్ని కాంగ్రెస్ ఎందుకు గౌరవించలేదు?

- అర్జున్

ధర్మ పరిరక్షణే ధ్యేయంగా..
సంస్కృతిని కాపాడే లక్ష్యంగా..
మన ఔన్నత్యాన్ని పెంచేలా..
మన ఔచిత్యాన్ని చాటేలా..
తెలుగు చరిత్రలోనే తొలిసారి..
ధర్మం కోసం అక్షర తపస్సు చేస్తూ..
తెలుగు ప్రజల కోసం వస్తున్నది..

"ఋషి తెలుగు దినపత్రిక"

'కురుక్షేత్రం' అన్న పేరుతో..
సంపాదకీయాన్ని తీసుకొస్తున్నది
ఆసక్తి కలిగిన రచయితలు..
ధర్మ పరిరక్షకులు..
ఈ అక్షర యజ్ఞంలో
పాలుపంచుకోవాలని విజ్ఞప్తి.
కురుక్షేత్రం పేజీ కోసం తమ
వ్యాసాలు పంపి
మరింత మందికి జ్ఞానాన్ని
ప్రసాదించాలని వినతి.

కాపాడుకుందాం
మన దేశాన్ని!
మన ధర్మాన్ని!!

శివాజీ ధీరత్వం.. సప్తకోటేశ్వరాలయం

సప్తకోటేశ్వరాలయం.. గోవాలోని పోండా తాలూకాలోని నార్వే గ్రామంలో ఉన్న ఒక హిందూ దేవాలయం. ఇది కొంకణ్ ప్రాంతంలోని ఆరు గొప్ప శివాలయాలలో ఒకటి. ఈ ఆలయ ప్రధాన దేవుడు సప్తకోటేశ్వరుని రూపంలోని శివుడు. ఈ ఆలయం గొప్ప మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. మిగతా ఐదు ఆలయాలు మంగూషి ఆలయం, మహాదేవ ఆలయం, నాగుషి ఆలయం, తాంబ్డి సుర్ల ఆలయం, శ్రీ శాంతదుర్గ ఆలయం. సప్తకోటేశ్వరాలయం కుశావతి నది ఒడ్డున, చుట్టూ పచ్చని చెట్లతో ఉంది.

ఈ ఆలయ చరిత్ర అనేక శతాబ్దాల నాటిది. అసలు ఆలయం పోర్చుగీస్ కాలంలో ధ్వంసమైందని చరిత్ర. ఆ చరిత్రలోకి తొంగిచూస్తే.. పోర్చుగీస్ క్రైస్తవ మతోన్మాద వైస్రాయ్ గోవాలో క్రైస్తవం మాత్రమే ఆచరించాలని స్థానిక హిందువులకు ఆదేశాలు జారీచేశాడు. దాంతో వేల మంది హిందువులు గోవా విడిచి పారిపోయారు. మిగతావారిని వైస్రాయ్ క్రూరంగా హింసించాడు. నలుగురు మతం మారిన పాస్టర్లు తమ విశ్వాసాన్ని ప్రకటించుకోవటానికి హిందువులను మరి ఎక్కువగా హింస పెట్టారు. ఈ నలుగురిని శివాజీ మహారాజ్ తమ వద్దకు పిలిపించుకొని.. వారిని స్వధర్మం స్వీకరించి హింస మానుకోవాలని సూచించారు. దానికి వాళ్లు ససేమిరా అన్నారు. అంతే తన కత్తి తీసి నలుగురిని శిరచ్ఛేదం చేశారు. తరువాత తన సైన్యంతో మెరుపు దాడులు చేసి పోర్చుగీస్ ఆస్తులన్నీ అగ్గిపాలు చేశాడు శివాజీ. ఎటు చూసినా బూడిద కుప్పలు మిగిలాయి. బెదిరిపోయిన గోవా వైస్రాయ్.. వెంటనే శివాజీతో రాజీ కుదుర్చుకొని, క్రైస్తవ మతం ఆదేశాలు వెనక్కి తీసుకొని 1,50,000 పగోడాలు జరిమానా కట్టాడు. ఛత్రపతి శివాజీ 1667 డిసెంబర్ 12న తన సామ్రాజ్యానికి తిరుగు ప్రయాణం చేస్తూ క్రైస్తవుల చేతిలో ధ్వంసం అయిన సప్తకోటేశ్వర్ ఆలయాన్ని పునర్నిర్మించారు. హైందవ ధర్మ పరిరక్షణ.. దేవాలయాల రక్షణ కోసం యుద్ధం చేసి శివాజీ విజయం సాధించిన అనేక యుద్ధాలలో ఇదీ ఒకటి.

- చక్రవర్తి

OWNED, PUBLISHED AND PRINTED BY **TIRUMALASHETTY RAMACHANDRA RAO**, PRINTED AT VAIBHAV ART PRINTERS, #11-5-419, RED HILLS, LAKADIKAPOOL, HYDERABAD500004, TELANGANA, PUBLISHED AT 6-1-628/4/7, MARKET ROAD, KHIRATABAD, HYDERABAD-4, TELANGANA EDITOR : **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NUMBER: APTEL/2008/26409, CELL: 9666711515, EMAIL: rhushinews@gmail.com